# జీవితం ..!

నిరాశలోనే ఆశ ఉంది
తిరస్కారంలోనే పరిష్కారం ఉంది
ఓటమిలోనే పాఠం ఉంది
నిర్లక్ష్యంలోనే లక్ష్యం ఉంది
నిదానంలోనే సమాధానం ఉంది
నీ భవిష్యత్తు నీ చేతుల్లోనే ఉంది
దానిని ఎలా మలుచుకుంటావో
నీ ఆలోచనల్లో ఉంది....!


నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 59 సోమవారం, నవంబర్ 24, 2025 , పేజీలు - 12 వెల : 2/-


# సత్యసాయిబాబా ప్రేమతో మనుషులను గెలిచారు




**సత్యసాయి జిల్లా:** సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకు న్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శతజ యంతి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాకుండా అమలు చేశారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారని కొనియాడారు. జీవిత ంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని వారు అందించారని, 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారని తెలిపారు. వారు ప్రపంచ వ్యాప్తంగా సేవలందిస్తున్నారని అన్నారు.ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకోవడం బాధ్యత : సత్యసా యిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకా శంగా పేర్కొన్న సీఎం రేవంత్? రెడ్డి ఆయన ప్రేమతో మనుష లను గెలిచి, సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారన్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారని, ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. సత్యసాయిబాబా ప్రేమతో మనషులను గెలిచారు : సీఎం రేవంత్ రెడ్డివారి గురించి మాట్లాడుకోవాలన్న, వారి సేవలను స్మరించు కోవాలన్న కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను బాబాగారు ట్రస్టు ద్వారా చేసి చూపించారు. అందులో ముఖ్యంగా కేజీ టు పీజీ ప్రతి ఒక్కరికి విద్యను అందించాలి. ప్రతి వాడు చదువుకోవడం ద్వారా జీవితంగా రాణించగలుగుతారని నమ్మి ప్రభుత్వాలతో పోటీ పడి పేదలకు ఉచిత విద్యనందించడం ద్వారా వేలాది మంది జీవితాల్లో వెలుగులను బాబా నింపగలిగారు. పేదలకు ప్రభుత్వం అందించే వైద్యం సరిపోనప్పుడు ఆయన చివరి దశలో ఉన్నవాళ్లను, మరణం తప్ప ప్రత్యామ్నాయం లేదనుకున్నవాళ్లను లక్షలాది మందిని బతికించ గలిగారు"-రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రితాగునీటి సమస్యను పరిష్కరిం చారు : ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు వేగంగా నెరవేర్చిందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారని, చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారని కొనియాడారు. పాలమూరు(ఉమ్మడి మహబూ బ్‌నగర్) వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళ నాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారని తెలిపారు. తెలంగాణలో కూడా సత్యసాయి జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తామని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు, ఛత్తీస్‌గఢ్, మేఘాలయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు హాజరయ్యారు.ఒక లక్ష్యం కోసం సత్య సాయి అవతరించారు : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పుణ్యభూమి పుట్టపర్తిలో ఒక లక్ష్యం కోసం సత్యసా యి అవతరించారని అన్నారు. సత్యసాయి ఒక ఉద్దేశంతో లోకా నికి వచ్చి దాని కోసమే జీవించారని, మన కోసం సాయి సిద్ధాంతాన్ని ఇచ్చి వెళ్లారని తెలిపారు. సత్యసాయిబాబా తన బోధనలతో కోట్ల మందిని ప్రభావితం చేయగలిగారని, క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం గురించే సత్యసాయిబాబా చెప్పేవారని గుర్తుచేశారు.

## దక్షిణాఫ్రికాలో ప్రధాని మోదీ బిజీ బిజీ



**దక్షిణాఫ్రికా:** జీ-20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ చేరు కున్న ప్రధాని మోదీ బిజీబిజీగా గడుపుతున్నారు. పలు దేశాల ప్రధానులతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల గురించి చర్చలు జరుపుతున్నారు. ప్రధాని మోదీ ఆదివారం ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధానమంత్రి సనే తకైచితో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు .మెలోనితో జరిగిన సమావేశంలో భారతదేశం, ఇటలీ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడంపై ప్రధాని చర్చించారు. మెలోనీని ప్రధాని మోదీ కలవడం రెండు రోజుల్లో ఇది రెండోసారి. శనివారం, జోహన్నెస్‌బర్గ్‌లోని జీ-20 శిఖరాగ్ర సమావేశ వేదికపై ఇద్దరూ కరచాలనం చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం సమావేశమై పలు అంశాల గురించి చర్చించుకున్నారు. అనంతరం జపాన్ ప్రధాని తకైచితో ప్రధాని సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించారు. తకైచి జపాన్ ప్రధాని అయిన తర్వాత ఆమెతో ప్రధాని మోదీ సమావేశం కావడం ఇదే తొలిసారి కాగా, అంతకుముందు, భారతదేశం, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఆ దేశ ప్రధానమంత్రి మార్క్ కార్నీని కూడా మోదీ కలిశారు . గత కొన్ని సంవత్సరాలుగా భారత్, కెనడా మధ్య సంబంధాలు క్షీణించాయి. అయితే కార్నీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఈ సమావేశంలో వీరిద్దరూ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచాలని నిర్ణయించుకున్నారు. ఇక, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కూఫ్‌తో కూడా మోదీ సమావేశపై పలు అంశాలు చర్చించారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి కే. రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనం తరం, ఈ సమ్మిట్‌కు సంబంధించి పలు విషయాలపై అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో ఈ సమ్మిట్‌ను నిర్వహించాలని చెపా ్పరు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రతినిధులు, అంబాసిడర్లు ఈ సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాస్‌లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదని, సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఉంటుందని వెల్లడించారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలి స్తానని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది రాకూడదని చెప్పారు. బందో బస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచిం చారు. సమ్మిట్‌కు హాజరయ్యే మీడియాకు కూడా తగిన ఏర్పాట్లు చేయాల ని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. ఈ సదస్సుకు దేశ విదేశాల నుండి సుమారు రెండు వేల మంది ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ స్థాయిలో తన విజన్, పాలసీలను ప్రదర్శించడానికి ఈ సమ్మిట్ ఒక ముఖ్య వేదికగా కానుందని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## మళ్లీ భారీ వర్షాలు




**అమరావతి, నవంబర్ 23:** ఆంధ్రప్రదేశ్‌ను వరుణుడు వీడడం లేదు. రాష్ట్రంలో ఎక్కడో అక్కడ వర్షాలు పడుతూనే ఉన్నాయి. దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ సోమవారానికి ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళా ఖాత ంలో ఇది తుఫానుగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

## సత్యసాయి కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేశారు



**శ్రీ సత్యసాయి జిల్లానవంబరు23:** భగవాన్ సత్యసాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించి ందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సత్యసాయి ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని.. బాబా కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేశారని పేర్కొన్నారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం గురించి సత్యసాయి చెప్పారని.. సకలజనుల సంక్షేమాన్ని బాబా కోరుకున్నారని చెప్పుకొచ్చారు. సత్యసాయి పుట్టపర్తి శతజయంతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.(ఆదివారం) సత్యసాయి సమాధిని ముఖ్యమంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసంగించారు సీఎం చంద్రబాబు.ఒక లక్ష్యం కోసం అవతరించారు.'భగవాన్ సత్యసాయి 1926 నవంబర్ 23వ తేదీన ఈ పుణ్యభూమిలో ఒక లక్ష్యం కోసం అవతరించారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లు తన జీవన ప్రయాణాన్ని సాగించి సాయి సిద్ధాంతాన్నిప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారు. సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 1940 మే 23వ తేదీన సత్యసాయి వయసు 14 ఏళ్లు... అప్పుడే ఆయన పూర్వాసన నామాన్ని వదలుకుని సత్యసా యిగా సాక్షాత్కరించారు.

## పీఠాలు కదిలిపోతాయ్



**హైదరాబాద్, నవంబర్ 23:** స్థానిక సంస్థల ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార, విపక్షాలు కసరత్తు ప్రారంభించాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అధికార కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉంది. ఆ పార్టీ ఆ దిశగా ముందుకు వెళ్తుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సైతం ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీలోని బీసీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. బీసీ నేతల్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ గుర్తు లేని సర్పంచి ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు.తాము తలుచుకుంటే భూకంపం సృష్టిస్తామన్నారు. బీసీలను తక్కువ అంచనా వేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని.. మీ పీఠాలు కదిలి పోతాయని హెచ్చరించారు. బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంగా మారుతుందని ఆయన జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే.. అవసరమైతే సర్పంచ్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తామన్నారు. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజు దీక్షా దివస్‌గా జరుపుతున్నామని వివరించారు.

## ఎస్ఐఆర్ సంస్కరణ కాదు, బలవంతపు అణచివేత



**న్యూఢిల్లీ:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీమరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తీవ్రమైన పని ఒత్తిళ్ల కారణంగా పలువురు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉదంతాలపై ఘాటుగా స్పందించారు. ఎస్ఐఆర్‌ను బలవంతపు అణిచివేత గా అభివర్ణించారు. ఈ ప్రక్రియ దేశ ప్రజలను వేధించేందుకు చేపట్టిన 'ఉద్దేశపూర్వక కుట్ర' అని ఆరోపించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఈమేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియ దేశంలో అలజడి రేపిందని, ప్రజాస్వామ్యానికి తిలోదకాలు వదిలి అధికారంలో ఉన్నవారికి కొమ్ము కాసేందుకు ఉద్దేశించిన ప్రక్రియ అని రాహుల్ పేర్కొన్నారు. నిజమైన ఓటర్లను తప్పించడం ద్వారా ఎలక్టోరల్ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేయడం, ఓట్ల చోరీని అప్రతిహతంగా కొనసాగించం ఎస్ఐఆర్ లక్ష్యమని ఆరోపించారు. 'ఎస్ఐఆర్ పేరుతో పౌరులను వేధించేందుకు ఉద్దేశపూర్వకంగా కుట్ర జరిగింది. విపరీతమైన ఒత్తిడి బీఎల్ఓల మృతికి కారణమవుతోంది' అని తప్పుపట్టారు.

## సరిహద్దులు మారవచ్చు

### - సింధ్ భారత్‌లోకి తిరిగి రావచ్చు




**న్యూఢిల్లీ:** దేశ సరిహద్దులు మార వచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే పాకిస్థా న్‌లోని సింధ్ ప్రాంతం కూడా భారత్‌లోకి తిరిగి రావచ్చని అన్నా రు. నాగరికత పరంగా సింధ్ ఎల్ల ప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివా రం జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్‌మాట్లాడారు. 1947లో దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌కు వెళ్లిన సింధ్ ప్రాంతం, సింధూ నది గురించి ఆయన ప్రస్తావించారు. 'సింధ్ భూమి నేడు భారత్‌లో భాగం కాకపోవచ్చు. కానీ నాగరికత పరంగా సింధ్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుంది. ఈ భూమి విషయానికొస్తే సరిహద్దులు మారవచ్చు. ఎవరికి తెలుసు, రేపు అని అన్నారు.కాగా, బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ గురించి ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. ఆయన పుస్తకంలో సింధ్ హిందువుల గురించి రాసినట్లు తెలిపారు. 'సింధ్ హిందువులు, ముఖ్యంగా ఆయన తరానికి చెందినవారు, ఇప్పటికీ భారతదేశం నుంచి సింధ్ విడిపోవడాన్ని అంగీకరించడం లేదు. సింధ్‌లోనే కాదు, భారతదేశం అంతటా హిందువులు సింధూ నదిని పవిత్రంగా భావిస్తారు. సింధ్‌లోని చాలా మంది ముస్లింలు కూడా సింధూ నది నీరు మక్కాలోని ఆబ్-ఎ-జంజామ్ కంటే తక్కువ పవిత్రమైనది కాదని విశ్వసిస్తారు. ఇది అద్వానీ పుస్తకంలోనిది. సింధూ నదిని పవిత్రంగా భావించే మన సింధ్ ఎల్లప్పుడూ మన సొంతమే. వారు ఎక్కడ ఉన్నా ఎల్లప్పుడూ మనవాళ్ళే' అని అన్నారు.

## దూర విద్యా డిగ్రీ తరగతులు ప్రారంభం



చర్చ:- హుస్నాబాద్: ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని : ఈరోజు అంబేద్కర్ దూర విద్యా కేంద్రంలో అడ్మిషన్ పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ మరియు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ దూర విద్యా కేంద్రం తరగతులు ప్రతి ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి గారు తెలియజేశారు. ఈ ప్రోగ్రాంను ప్రారంభించిన తర్వాత ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బిక్షపతి గారు మాట్లాడుతూ దూరవిద్యా కేంద్రం విద్యార్థులు ఆదివారం తరగతులకే కాకుండా రెగ్యులర్ గా జరిగే తరగతులకు కూడా హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారు అంబేద్కర్ దూర విద్యా కేంద్రం అవశ్యకత తరగతులు మరియు పోటీ పరీక్షల గురించి కూడా సమాచారాన్ని తెలియజేశారు. విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. పని చేస్తూ చదువుకొనే విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దూర విద్యా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వద్దుల చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్ అంది సదానందం, కంప్యూటర్ ఫ్యాకల్టీ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక







చర్చ, సుజాతనగర్: రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ డిఏ మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెంలోని టీఎస్ యుటిఎఫ్ టీచర్ భవన్ సుజాతనగర్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజయ్య మాట్లాడుతూ ప్రస్తుత సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ %-% 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఐఎంఎఫ్ఎస్ ఆధార్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సుజాతనగర్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా జి.రాజారావు, జనరల్ సెక్రెటరీగా ఎం.రాందాస్, వైస్ ప్రెసిడెంట్లుగా జయబాయి, వీరభద్రమ్మ, ట్రెజరర్ గా బి.భాస్కరరావు, సెక్రెటరీలుగా సుజాత, కృష్ణకుమారి, నరసింహారావు, పద్మ, సబ్ కమిటీ మెంబర్ గా బి.సీతారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మండల కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి.నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు తావురియా, బిక్కు దాసు, ఈరు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా సింగరాయ జాతరను పరిశీలించిన ఏసిపి





చర్చ:- కోహెడ : మండలంలోని కూరెళ్ళ తంగళ్ళపల్లి గుండారెడ్డిపల్లి బస్వాపూర్ గ్రామాల మధ్యగుట్టలో నుంచి కొండ గుహలో ఉండే స్వామివారిని దర్శించు కోవడా నికి ఎంత కష్టమైనా భక్తులు వెనకాడరు. కేవలం ఒక్కరోజు మాత్రమే జరిగే ప్రతాప సింగరాయ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు. ఈ జాతర ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ అమావాస్య రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మాత్రమే జరిగే జాతరకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటే ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. కాకతీయుల కాలంలో 11, 13 వ శతాబ్దం మధ్యలో సింగరాయ అనే ఇంజనీరు నాటి ఉమ్మడి మెదక్ జిల్లా కొండపాక గుట్టలో పుట్టిన మోయతుమ్మెద వాగు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలిసే చోట ప్రాజెక్టును నిర్మించదానికి వచ్చాడని ఇక్కడి ప్రకృతి అందాలకు పులకరించి ఇక్కడే ఉన్న కొండపై లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నిర్మించుకొని ఉండిపోయాడని చరిత్రకారులు చెబుతారు. పశ్చిమ దిశగా ప్రవహించే మోయతుమ్మెద నీటిలో స్నానమాచరిస్తే సర్వ రోగాలు నయం అవుతాయని భక్తుల నమ్మకం. మహారాష్ట్ర పూణే సోలాపూర్ తదితర దూర ప్రాంతాల నుంచి ఒక్కరోజు ముందుగానే భక్తులు బంధువుల ఇంటికి చేరుకొని ఉదయాన్నే అంతా కలిసి సింగరాయ జాతరకు వెళ్తారు. అని ఏసీపీ సదానందం తెలిపారు ఈ కార్యక్రమంలో సీఐ కొండ్ర శ్రీనివాస్ కోహెడ ఎస్సై అభిలాష్ సందర్శించారు

## డీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన దేవిప్రసన్నకు సన్మానం



చర్చ, కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన కొత్తగూడెంకు చెందిన తోట దేవి ప్రసన్నను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం దేవీ ప్రసన్నను సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేసిన దేవి ప్రసన్న నియామకంపై సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ బలపడేందుకు ఆమె నాయకత్వం కీలకమని అన్నారు. అనంతరం దేవీప్రసన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హైకమాండ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోస్ట్ ఆఫీస్ వాసు, మందా హనుమంతు, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన దేవిప్రసన్నను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## అయ్యప్ప దీక్షపరుల పాదయాత్రను ప్రారంభించిన డీఎస్పీ



చర్చ, కొత్తగూడెం: పట్టణ పరిధిలోని ముర్రేడువాగు సమీపంలో నిర్మించతలపెట్టిన శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అయ్యప్ప స్వామి వారి ఆలయ సన్నిధాన నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలనే సంకల్పంతో పలువురు దీక్షాపరులు ఆలయ ప్రాంగణం నుండి పాల్వంచ మండలం జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర లో సుమారు 200 మందికి పైగా దీక్షాపరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని విశ్వేశ్వర ఆలయమునకు ఉన్నటువంటి వాస్తు ప్రస్తుతం ఈ ఆలయానికి మాత్రమే సంతరించి బడి ఉన్నదని, ఈ నూతన సన్నిధానం కూడా కాలములోనే దక్షిణ కాశీలా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి ప్రతి హిందువు, ప్రతి భక్తుడు తమ శక్తి కొలది విరాళాలు అందచేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతాం

- మహిళలంతా ఐక్యంగా ఉండాలని సందేశంతో చీరల పంపిణీ
- మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం
- రాష్ట్ర, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- చిగురుమామిడిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ







చర్చ:- బ్యూరో కరీంనగర్ : మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు.

మ హిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. మహిళలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి సర్వే చేసిన సమయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో ఎక్కువ మంది చదువుకున్న వారేనని సర్వేలో తేలిందని తెలిపారు. అందువల్ల మహిళలు తమ పిల్లల చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, మరో సంవత్సరం మరో దఫా ఇండ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

**అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చిగురుమామిడి మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ లో... సైదాపూర్ లోని విశాల సహకార పరపతి సంఘం ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉచిత బస్సు, గృహలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఇప్పటికే ఆర్థిక చేయూతనిచ్చామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించి వారు ఆర్థిక బలోపేతం అయ్యే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందించే బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలని కోరారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు. సైదాపూర్ మండల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్వరలో ఉచిత వైద్య క్యాంపులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష, కళ్ళకు సంబంధించిన పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డి ఆర్ డి ఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- భద్రాచలం లో కరపత్ర ఆవిష్కరణ
- సిపిఐఎంఎల్ మాసలైన్ పార్టీ రాష్ట్ర
- సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగారెడ్డి



చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాచలం నియోజకవర్గం, 24 సోమవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి అని ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారంటీల హామీ తో పాటు అనేక వాగానాలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా డిసెంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నది. సంబరాలు మారుమో గుతాయేమోగాని ప్రజల బతుకులు మాత్రం మారలేదు అని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇందిరమ్మ ఇల్లు ఆడబిడ్డలకు 2500 రూపాయలు, వృద్ధ పెన్షన్లు 4000 రూపాయలు పెంచటం, వికలాంగులకు 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం, రైతు రుణాలు రద్దు, ఆటో కార్మికులకు వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 రూపాయల జీవన భృతి, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి, పంటలకు బోనస్ సకాలంలో చెల్లించటం వంటి హామీలు అమలు అమలు కాలేదనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా అన్యాయం అలాగే ఈ సంవత్సరం అతి వర్షాల వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన ఈ సమయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోకపోగా, పంటల భీమాను అమలు చేయలేదని పండిన కొద్దిపాటి పంటలను కొనుగోలు చేయుటకు నిబంధనల పేరుతో రైతులను ముప్పు తిప్పలు పెట్టడం దుర్మార్గంమనీ ఆయన అన్నారు. ఇట్టి పరిస్థితుల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ (ప్రజాపంథ )రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 24వ తేదీన కలెటరేట్లు ముందు ధర్నాలు ప్రదర్శనలు జరపమని పిలుపునిచ్చిందని, ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని నిర్ణయించిందని ఆయన అన్నారు. ఈ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు రైతాంగము అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో సిపిఐఎంఎల్ మాసలైన్ ( పార్టీ ప్రజాపంథ )పార్టీ ఆఫీసులో ఆ సమస్యపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కచ్చల కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయన్న మునిగల శివ ప్రశాంత్, మునిగిల మహేశ్వరి, భాస్కరు, కుమారి, శారద, శాంతక్క, రామ, పిరదోసు, షకీరా , నసీమా, కృష్ణకుమారి, గౌతము తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకునిచ్చిన కోరేగడ్డ రక్షణకై జరిగే పోరుకు ప్రజలు సిద్ధమవ్వాలి

- కోరేగడ్డ భూములకు తక్షణమే హక్కుపత్రాలు ఇవ్వాలి
- కొండా చరణ్ బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షులు



చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :చర్ల మండలంలో బి ఎస్ పి కార్యాలయంలో ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు పడిగల వెంకట్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరకట్ట నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ కరకట్ట నిర్మాణం జరిగితే వేలాది ఎకరాల కోరేగడ్డ భూమి నీట మునుగుతుంది. పది పంచాయతీలు, ఇరవై ఒక్క గ్రామాలు, పందొమ్మిది వందల కుటుంబాలు, ఎనిమిది వేలకు మంది జనాభా జీవనోపాధి కోల్పోతున్నారు. నాడు బిఆర్ఎస్ చేపట్టిన ఈ నిర్మాణ పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుంది. ఎవరికోసమో తీసుకువెళ్లే నీళ్ల కోసం మా ప్రాంత ప్రజల జీవనోపాధిని నాశనం చేయడం సరైనది కాదు అని అన్నారు. అందుకని కోరేగడ్డని నీటముంచేందుకు కరకట్ట నిర్మానానికి శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్ ని ఆ పనిని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ లను రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో బ్రతుకునిచ్చిన కోరేగడ్డ రక్షణకై జరిగే పోరుకు ప్రజలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కోరేగడ్డ భూములు నీటముంచే కరకట్ట నిర్మాణం నిలిపివేయాలని కోరేగడ్డ భూములకు తక్షణమే హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా వరద బాధితులకు ఐదు సెంట్లు ఇంటి స్థలం ఎందుకు ఇవ్వడంలేదు కాంగ్రెస్ నీ ప్రజలు నిలదీయాలని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించడం ద్వారా మాత్రమే గోదావరి పరివాహక ప్రాంత ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని, సర్వ సమానత్వం కోసం బహుజన రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీ ప్రజల ఐక్యత కోసం సంపూర్ణ అమలు కోసం నిరంతరం పాటుపడుతున్న బహుజన సమాజ్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు చెన్న%శ్రీ% మోహన్ పార్టీ మండల కార్యదర్శి గుర్రాల విజయ్, పార్టీ మండల కోశాధికారి ఎస్కె జహీరుద్దీన్ భాష, పార్టీ సీనియర్ నాయకులు కొండా కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకలు





చర్చ:-హుస్నాబాద్: చిన్న గ్రామంలో జన్మించిన సత్యసాయిబాబా వారు : మానవసేవయే మాధవసేవ అని నమ్మి సామాన్యులకు ఉన్నత విద్య, ఆధునిక వైద్యం, త్రాగునీరు అందించి ప్రపంచానికి భారతీయ ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలిచిన మహాను భావుడని కొనియాడుతూ స్వామివారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేసి శతవర్ష జన్మదిన వేడుకలను హుస్నాబాద్ కోర్టు న్యాయమూర్తి బి. రేవతి ప్రారంభించి హుస్నాబాద్ సమితి ఆధ్వర్యంలో ఇరువురి విద్యార్థులకు సైకిల్లను, పేదలకు చీరలు, దుప్పట్లు అందించారు. హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలోనే పాల్గొని పేదలకు వస్త్ర దానం చేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ హుస్నా బాద్ లో సత్య సాయి మందిర్ ఏర్పాటుచేసి ప్రతి సంవ త్సరం సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషదాయకమని, ఈ సందర్భంగా సమితి సభ్యులను మరియు ప్రత్యేకంగా రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మురికి సంధ్యవలి ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, సమితి కన్వీనర్ కొత్తపల్లి రవీందర్,రామిని వైకుంఠం, డాక్టర్ శ్రీధర్ రావు,డాక్టర్ మురికి మురళి కృష్ణ, అయిత కైలాసం,కొత్తపల్లి దేవేందర్, కన్నోజు రామకృష్ణ, వాల సుధాకర్ రావు, జిల్లా వనజ శ్రీనివాస్, దొడ్డి లక్ష్మి, మాశెట్టి రాణి, కాపర్తి జయ, చంద్రకళ, చిదురాల నాగరాణి సదానందం, ఉమాదేవి, గడ్డం లక్ష్మి, రొడ్డ విజయ కుమార్,పూదరి లక్ష్మి, వనజ, తేలు రేణుక సంపత్, గౌరిశెట్టి రవీందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 100 మంది పేదలకు వస్త్రాదానం, అన్న ప్రసాదం వితరణ చేసారు. సమితి సభ్యులు ప్రభాత నగర సంకీర్థన, మహారాజ నగరసంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడానికి మహిళా సంఘాల చే రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..








**నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి నవంబర్ 23 :**రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు.ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు
శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు .మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్ పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని ,ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని, బస్సులను వారే నిర్వహించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కేటాయింపు ,బడి పిల్లల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత అప్పగించామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారి నిలబడినమే కాకుండా, కుటుంబాలను పోషించుకుంటూ ఆదాయం ఆర్జించ వచ్చని తెలిపారు.మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆత్మగౌరానికి తగ్గట్టుగా మహిళా సంఘాల కే కాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రివర్గం చీరల డిజైన్ కు ఏడాది పాటు ఆలోచించి మంచి నాణ్యమైన చీరలను మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి చీరలకు గాను, ప్రస్తుతం 65 లక్షలు రావడం జరిగిందని ,మరో 35 లక్షలు రాగానే పట్టణాలలోని మహిళలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ జిజిహెచ్ ,మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చేశామని, జిజిహెచ్ లో ప్రతినెల 800 డెలివరీలతో పాటు, అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 నుంచి 10 లక్షల పెంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, తాను సొంత నిధులతో ఏఎంఆర్పి కాలువలను బాగు చేయించానని, మహిళలు పిల్లల్ని బాగా చదివించుకోవాలని, వారు కుట్టుమిషన్ ల ద్వారా శిక్షణ పొందేందుకు, ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం న్యాక్ ద్వారా భవనాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తయితాయని, మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వచ్చే 3 సంవత్సరాల్లో నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా 29 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లపై ఖర్చు చేయడం జరుగుతున్నదని, 400 కోట్లతో నల్గొండ జిల్లాలో డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట చేస్తున్నదని, ఇందులో బాగానే మంచి నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలు ,ఉచిత బస్సు, బస్సు నిర్వహణ వంటి సౌకర్యాలు కలగజేసామని ,వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాల తో పాటు, సామాజిక అంశాలను కూడా చర్చించాలని, ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా సహాయం చేసి మహిళలు బాగుపడేందుకు సహకారం అందిస్తామని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందని ,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ తో పాటు, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 20 లక్షల రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

# వీఆర్వోలు వీఆర్ఏల సేవలను గుర్తించి గ్రామ పరిపాలన

**చర్చ:- కరీంనగర్ :** అధికారులుగా పునర్నియామకం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞతలుగత ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిన్నటివరకు నిశ్శబ్ధంగా సేవలు అందించిన చిన్న ఉద్యోగుల హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడింది.అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించింది. ఈ నిర్ణయానికి వీఆర్వోల తరపున ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
అయితే, ఒక కీలక సమస్య ఇప్పటికీ పరిష్కార దశలోనే ఉంది. రెవెన్యూ విఆర్వో వ్యవస్థ రద్దు సమయంలో ఇతర డిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్పటికీ, అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదు. దీని వల్ల పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీఆర్వోలు ప్రారంభం నుండే రెవెన్యూ శాఖలో సేవలందించిన ఉద్యోగులైనందున, తమ గత సర్వీసును



న్యాయబద్ధంగా లెక్కించవలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.
ఈ మేరకు ఉద్యోగులు తమ విజ్ఞాపన పత్రాన్ని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గారికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి గారి ద్వారా అందజేశారు.
టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గారి స్పందన
ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ గారు మాట్లాడుతూ, "మీ ఆవేదనలో పూర్తి న్యాయం ఉంది. గ్రామ ప్రజలకు అండగా ఉండి ప్రజా సేవను నిర్వర్తించేది గ్రామ పరిపాలన అధికారులు. రెవెన్యూ వ్యవస్థలో మీకు ఉన్న అనుభవం అమూల్యం. గత సర్వీసును పరిగణలోకి తీసుకుని పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తాను. ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధంగా అమలు చేయడంలో మీ పాత్రను ప్రభుత్వం గుర్తించేలా నివేదిక అందిస్తాను" అని అన్నారు.

### ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు

1. గత ప్రభుత్వం కారణంగా కోల్పోయిన సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి.
2. ఇతర డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేసిన సేవా కాలాన్ని లెక్కించాలి.
3. పదోన్నతుల విషయంలో పూర్తి న్యాయం కల్పించాలి.
4. గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా పనిచేసే ఉద్యోగుల అనుభవాన్ని గౌరవించాలి.5, గతంలో ఉన్న 60 ,40 జీవోను సవరించి 50, 50 జీవో తీసుకువచ్చి మాకు సమన్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావ్ రాగి శ్రీనివాస్ గంగారపు రమేష్ పోలు కిషన్ గ్రామ పరిపాలన అధికారులు నారాయణ గాలి బాలాజీ పున్న పరిశయ్య పిట్టల దుర్గ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు
ప్రభుత్వం ఈ అంశంపై సానుభూతితో స్పందించి త్వరితగతిన అనుకూల నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగ సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది.

# కష్టాల కడలి దాటి.. ఖాకీ డ్రెస్ వరకు

- తండ్రి కూలీ... కుమార్తె ఎస్సై
- రాష్ట్రంలో టాప్ త్రీ స్థానానికి షీ టీమ్‌ను తీసుకెళ్లిన రమాదేవి
- ఎస్సైగా రమాదేవి సేవలకు అభినందనల వెల్లువ







**చర్చ, కొత్తగూడెం:**కష్టాలే తన విజయానికి మెట్లు... లక్ష్యాన్ని సాధించేందుకు ఎంత కష్టాన్నైనా భరించే తత్వం. లక్ష్య సాధనకు పేదరికం అడ్డు కాదంటూ విజయానికి మారుపేరుగా నిలిచి... పోలీస్ శాఖలో చోటు సాధించి... విధి నిర్వహణలో అందరిచే శభాష్ అనిపించుకుంటుంది పిండిపోలు రమాదేవి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలానికి చెందిన రమాదేవి తండ్రి రోజువారీ కూలీ పనులు చేస్తుంటారు. తల్లి అనారోగ్యంతో బాధపడుతుంది. చిన్నతనం నుంచే కష్టాలతో సహవాసం చేసిన రమాదేవి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించింది. ఉన్నత చదువులకు డబ్బులు లేకపోతే సెలవురోజుల్లో ఇటుకలు మోయడం, వ్యవసాయ పనులు, సిమెంటు అందించడం వంటి పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో బీటెక్ విద్యాభ్యాసం పూర్తి చేసింది. సరదాగా గడవాల్సిన బాల్యం తనకు ఎన్నో పాఠాలు నేర్పించింది. పేదరికంలో పుట్టిన రమాదేవి తాను పోలీస్ శాఖలో చేరి ప్రజలకు సేవ చేయాలని, వారికి భద్రత కల్పించాలని ఎన్నో కలలు కనేది. ఆ కలలకు రాచకొండ కమిషనరేట్‌లో ఉచితంగా అందించిన పోలీస్ శిక్షణ అండగా నిలిచింది. దేహధారుడ్యం, వ్రాత పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి తన కలను నెరవేర్చుకుని 2021లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం సాధించింది. కూతురు ఎస్సైగా ప్రభుత్వ కొలువు సాధించినప్పటికీ నేటికీ తండ్రి మాత్రం కూలీపనులు చేస్తూనే ఉన్నారు. తన కుమార్తె ఖాకీ డ్రెస్ ధరించి ప్రజలకు సేవ చేస్తుందని అందరికీ గర్వంగా చెప్పుకుంటున్నారు.

### ■ షీటీం ఎస్సైగా విశేష సేవలందిస్తున్న రమాదేవి

2021లో నవంబర్ 23న కొత్తగూడెం షీ టీమ్స్ ఎస్సైగా రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేళ్ల కాలంలో షీటీంలో మహిళల భద్రత కోసం అహర్నిశలూ కృషి చేస్తూ వారికి కంచుకోటగా నిలబడ్డారు. గత నాలుగేళ్ల కాలంలో కొత్తగూడెంలో ఈవ్ టీజింగ్‌ను నియంత్రించడం కోసం ఎంతో కఠినంగా వ్యవహరించారు. అంతేకాక విద్యార్థినుల్లో చట్టాలు, వారికి ఉన్న హక్కుల పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో సదస్సులు నిర్వహించారు. అంతేకాకుండా సైబర్ నేరాలపట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. మహిళల్లో ఎస్సై రమాదేవి అంటే ప్రత్యేక గౌరవాన్ని సంపాదించారు. రాష్ట్రంలో ఉన్న 30 షీటీమ్స్‌లో జిల్లా షీ టీమ్‌ను మూడో స్థానానికి తీసుకువెళ్లడంలో రమాదేవి కీలక పాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదు.

### ■ రమాదేవి సేవలకు ప్రశంసల వెల్లువ

షీటీం ఎస్సైగా ఎన్నో సేవలు అందిస్తున్న రమాదేవిని పలువురు ప్రశంసించడంతోపాటు అవార్డులతో సత్కరించారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం తన జీవితంలో మరిచిపోలేనిదని రమాదేవి చెప్తుంటారు. అదేవిధంగా ఎన్నో సత్కార కార్యక్రమాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గౌరవ సన్మానాలు జరిగాయి. ఇక తన సొంత ఊరు తొర్రూరులో ఎస్పీ కోటి రెడ్డి చేతుల మీదుగా ఘనంగా అభినందన లభించింది.

### ■ ఇటుకలు మోసిన చేతులతోనే నేడు ఖాకీ వేసుకున్నా:

పిండిపోలు రమాదేవి, ఎస్సై, షీటీమ్స్, కొత్తగూడెం
లక్ష్యానికి పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు. తండ్రి కూలీ పనులు చేస్తూ నన్ను చదివించే పరిస్థితి లేకపోవడంతో నేనూ కూలీపనులకు వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అనుకున్న లక్ష్యాన్ని సాధించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. పేదరికంతో మగ్గిపోతున్న అమ్మాయిలకు ధైర్యం చెప్పి, మార్గం చూపాలనేది నా లక్ష్యం. కూలీ పనులు చేసిన నా చేతులు నేడు సమాజానికి రక్షణగా నిలవడం గర్వకారణంగా ఉంది. జీవన పోరాటంలో ఓడిపోకుండా, కష్టాలను మెట్లగా చేసుకుని పైకి ఎదిగాను. ఈ విజయం నా తల్లిదండ్రులకే అంకితం.

## గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**భద్రాచలం నియోజకవర్గం,దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామం లోని పాఠశాల నందు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనియం. మన రాష్ట్రంలోని చేనేత కార్మికులచే తయారు చేయబడిన చీరలను మన రాష్ట్ర మహిళలకు అందజేయడం శుభపరిణామం.
మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను అందిస్తుంది. వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెం దాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణ మూర్తి( సత్యాలు) కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) మాజీ సర్పంచ్ లు కుంజా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, తెల్లం వరలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కోడి చంటి, గద్దం బాలాజీ, తెల్లం హరికృష్ణ, బొల్లిశేఖర్, కొమ్ము రంజిత్ కుమార్, తోట రమేష్, పోడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, జెట్టి రామకృష్ణ, బర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రిన్సీని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ



**చర్చ, సత్తుపల్లి:**తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో బీసీ యువ నాయకులు కళ్లెం గోపాలరావు విజయలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి శాన్విత ( ప్రిన్సీ ) 2 వ జన్మదిన వేడుకలు అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు ఆహ్వానించగా ఆయన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయుం ారోగ్యాలతో ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత స్థితిలో జీవించాలని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలరావు నాకు చిరకాల మిత్రుడని ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి నన్ను ఆప్యాయంగా ఆహ్వానిస్తాడని ఆయనకు నాపై ఉన్న అభిమానాన్ని నేనెప్పుడు మరచిపోలేనని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ గౌడ సంఘ సీనియర్ నాయకులు బొమ్మగాని రామనాథం,పగిడి ప్రత్తి శ్రీను,మాగం వెంకటేశ్వర్లు, రాచబంటి వంశీ, పిచ్చయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రాని ఇందిరమ్మ

- ఇండ్లు నూప రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు



**చర్చ బ్యూరో,భద్రాద్రి కొత్తగూడెం :**భారతీయ జనతా పార్టీ చర్ల మండల నాయకులు, ఉప్పరి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యల పై పంచాయతీ లోని గ్రామాలను ఆదివారం నాడు సందర్శించడం జరిగింది. స్థానిక ప్రజలు ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో జరిగిన అవకతవకల పై పార్టీ నాయకుల కు వివరించారు. గన్నవరం గ్రామం లో ఉన్న అర్హులను గుర్తించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. మారుమూల గ్రామాలలో మండల అధికారులు ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ అభ్యర్థుల కు కేటాయించడం పై నూప రమేష్ మండిపడ్డారు. ఈ పంచాయతీ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం, కార్య దర్శులు శ్రీనివాస్ చారి, మాధవరావు, ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మ రాజు, పర్సిక వినయ్, కల్లూరి సావిత్రి, పి భద్రమ్మ, సారమ్మ, వాసం కృష్ణ, పి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి సినిమాలో తల్లాడ యువత




**చర్చ, సత్తుపల్లి:** పర్యావరణ హితం కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం తల్లాడ మండల యువకులను వరించింది. వనజీవి రామయ్య బయోపిక్ కథాంశంతో ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతాకంపై ప్రముఖ సినీ హీరో బ్రహ్మాజీ,నటి నాగమణి హీరో, హీరోయిన్లుగా దర్శకుడు వేముగం టి,నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మెహన్, కెమెరామెన్ రమణ,గార్ల రాంబాబు సారథ్యంలో వనజీవి రామయ్య సినిమాను నిర్మిస్తున్నారు.విస్తృత్తంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేస్తూ వనజీవి రామయ్య ఆశయ సాధనలో మేము సైతమంటూ ముందుండే తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, మల్లవరం కు చెందిన దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ సభ్యులకు వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశాన్ని దర్శకుడు వేముగంటి,నిర్మాత చంద్రశేఖర్ కల్పించారు.ఖమ్మం నగరంలోని నేచర్ వ్యాలీ లో జరిగిన సినిమా షూటింగ్ లో భాగంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ, వనజీవి రామయ్య కు కలెక్టర్ ద్విచక్ర వాహనాన్ని బహుకరించే సన్నివేశాలను వీరితో చిత్రీకరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ





**చర్య:- కోహెడ :** మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది మహిళలకు బొట్టు పెట్టీ చీర (సారే) అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ 22 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.. కోహెడ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయానికి 10 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్,డీఆర్డీవో జయదేవ్, ఆర్డీవో రామ్మూర్తి,ఇతర ముఖ్య నేతలు , అధికారులు పాల్గొన్నారుతెలంగాణ ప్రభుత్వం లో అధికారంలోకి రాగానే అనేక కార్యక్రమాలు చేపట్టిందిమహిళా సంఘాలకు ఈ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా లేని వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరిగిందిమహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు , సోలార్ ప్లాంట్ లు ,బస్సులు ఇవ్వడం జరుగుతుంది..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తుంది.. గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి బొట్టుపెట్టి మహిళా సంఘాల వాళ్ళ చీరలు సారె పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నారు అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ ఈ చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది.మహిళలకు స్ఫూర్తిదాయకమైన పాట అలవర్చుకొని భవిష్యత్ లో ఆర్థిక వృద్ధి సాధించి మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలిరాష్ట్రంలో ఎక్కడ మహిళా సంఘాల మీటింగ్ జరిగిన హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ద్వారా ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా మారిందని చెప్పండి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు మండలానికి ఒక కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ రాబోతుంది.. మండలానికి ఒక మెడికల్ కాలేజీ వచ్చి ఆరోగ్య పరీక్షలు చేస్తారు..కుల సర్వే లో కులం ,మతం రాజకీయాలు కాదు ఏ కుటుంబం అయితే విద్యలో మంచిగా ఉందో ఆ కుటుంబం లో పరిస్థితులు బాగున్నాయని అని తేలింది..ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతాం.. నాకు ఒక అక్క చెల్లె ఉన్నారు..మా ఆడబిడ్డలతో సమానంగా మిమ్మల్ని చూసుకుంటామీకు ఏ కష్టం రానివ్వను ప్రైవేట్ బస్సు ఈ మండలానికి రాకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నాం.. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రతి గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం అని అన్నారు గౌరవెల్లి ప్రాజెక్ట్ ఒక్కో మెట్టు పూర్తి చేసుకొని ప్రాజెక్ట్ కంప్లీట్ చేసుకుంటున్నాంకాలువల్లో భూములు కోల్పోతున్న వారికి ధన్యవాదాలువారి త్యాగాలతో ప్రాజెక్ట్ పూర్తి అవుతుందిత్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు

## సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం

**కవి ఆవుల పోతురాజు**






**చర్య, సత్తుపల్లి:**నా కుటుంబ నేపథ్యం, సమాజంలో చూసిన సంఘటనల ఆధారంగా కథలు రాసానని నాన్నే నాహీరో పుస్తకాన్ని రాసిన బాల కవి ఆవుల పోతురాజు అన్నాడు. తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాదు లో ఆదివారం జరిగిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం లో పోతురాజు బాల అతిథిగా పుస్తక రచయితగా పాల్గొని మాట్లా డారు. సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పోతురాజు మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తనకు సమాజంలోని సంఘటనలు కథలు రాసేలా ప్రోత్సహించాయని చెప్పారు.బాలల సాంస్కృతికోత్సవంలొ భాగంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో పుస్తకాలు రాసిన తొమ్మిది మంది బాల కవులలో ఒకరిగా ఖమ్మం జిల్లా,సత్తుపల్లి నుండి పోతురాజు పాల్గొని బాల కవుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతురాజు ను తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,
జె.చెన్నయ్య,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రత్తిపాక మోహన్,నిర్వాహకులు గరిపెల్లి అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## గొర్రెను ఢీకొట్టి ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది







**చర్య, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చెరుకుపల్లి వద్ద రోడ్డు దాటుతున్న గొర్రెను ఢీకొని గాయాల పాలైన వ్యక్తి కొత్త జగన్నాధపురం గ్రామానికి చెందిన కొరసా. భరత్ మరొక వ్యక్తి పల్సర్ బైక్ పై సత్తుపల్లి నుండి చెరుకుపల్లి వెళుతుండగా సంఘటన జరిగింది. గొర్రె అక్కడికక్కడే మృతి చెందగా గ్రామస్తులు, రోడ్డు మీద వెళ్లేవారు సత్తుపల్లి 108కి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఇఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ. పైలెట్ ఏకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాల పాలైన వ్యక్తికి కట్లు కట్టి ఆధునిక వైద్య విధానంలో మెడపట్టి"(సికొల్లార్ ) పెట్టి ఆక్సిజన్ పెట్టిఐవి ఫ్లూయిడ్స్ పెట్టి 108 అంబులెన్స్ లోనే చికిత్స అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని చెరుకుపల్లి కొత్త జగన్నాధపురం గ్రామస్తులు, మరియు108 సర్వీస్ ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్, మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి.శివకుమార్ అభినందించారు.౦

## రాష్ట్రమంత్రి పొన్నంప్రభాకర్ కు వినతి పత్రం అందజేత



**చర్య:- హుస్నాబాద్ : పదవీ విరమణ పొందిన :**ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను విడుదల చేయుట గురించి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం సమర్పించిన హుస్నాబాద్ డివిజన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా మంత్రి వారితో సానుకూలంగా మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి సూచించారు. రిటైర్మెంట్ రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, బకాయిలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం హుస్నాబాద్ డివిజన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు మల్కిరెడ్డి మోహన్ రెడ్డి ప్రకటనలో తెలియజేస్తూ గత రెండు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జిపిఎఫ్, టి జి ఎల్ ఐ సి, జిఐఎస్, ఎన్ క్యాష్మెంట్, గ్రాట్యూటీ, కమిషన్లతోపాటు, పిఆర్ సి ఏరియల్ కూడా ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరంగా ఉన్నదని, రిటైర్డ్ అయిన ఉద్యోగులు వారి పిల్లల పెళ్లిళ్ల కోసం, ఆరోగ్య ఇబ్బందులు , గృహ నిర్మాణాలు వీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నందున బ్యాంక్ ఈ అమ్మాయిలు కట్టలేక నానా అవస్థలు పడుతూ ఎంతోమంది మానసిక వేదన గురవుతూ డబ్బులు రాకుండా చనిపోతున్నారని, మా కుటుంబాలు రోడ్డుపాలవుతున్నారు, కావున వెంటనే మాకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పించేందుకు కృషి చేయాలని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ వినతి సమర్పణలో హుస్నాబాద్ డివిజన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ బ్రహ్మానందరెడ్డి , అసోసియేట్ అధ్యక్షులు చీకోటి జగన్మోహన్, కోశాధికారి సిద్ధిరాములు, సహాయ కార్యదర్శి కుమార్, జిల్లా బాధ్యులు కిషన్ నాయక్, వెంకట్రాంరెడ్డి, కోటి చింతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా కాంట్రాక్టర్ గారూ...

### సిమెంటు రోడ్డు వ్యర్థాలు ఎప్పుడు తొలగిస్తారు





**చర్య, కొత్తగూడెం:**మిషన్ భగీరథ పైపులైన్ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పట్ల రామవరం వెల్ఫేర్ సెంటర్ ప్రాంత ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ కోసం తవ్వకం చేసి నెలలు గడిచినా పనులు పూర్తి చేయకపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. నవంబర్ 7న తిరిగి పనులు ప్రారంభిం చేందుకు వచ్చిన కూలీలను స్థానికులు అడ్డుకున్న విషయం తెలిసిందే. సీసీ రోడ్డు వ్యర్థాలను డ్రైనేజీలో పడేయడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తూ అస్వస్థత పెరుగుతుందని వారు వాగ్వాదానికి దిగారు. దీనిపై కాంట్రాక్టర్ "రెండు రోజుల్లో వ్యర్థాలు తొలగిస్తాం" అని హామీ ఇచ్చి 15 రోజులు గడిచినా ఇంతవరకు తొలగిం చలేదు. ఉదయాన్నే ముగ్గులు వేసుకునే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రోడ్డు మీదే పడేసిన సిసి రోడ్డు వ్యర్థాలు కారణంగా కారు, ఆటో వెళ్లడం కష్టసా ధ్యంగా మారింది. "రాత్రి ఎవరికైనా అత్యవసరంగా 108 అవసరమైతే కూడా ఈ రోడ్డులోకి అంబులెన్స్ వచ్చేలా లేదు. ఇలాంటి పరిస్థితి ఏంటి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు వ్యర్థాల తొలగింపుపై అధికారుల నిర్లక్ష్యాన్ని కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పురపాలక శాఖ వెంటనే స్పందించి వ్యర్థాలను తరలించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ







**చర్య:- అశ్వారావుపేట :**ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఇందిరమ్మ చీర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ప్రయోజనం చేకూరేలా విస్తృతంగా అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద మరియు మధ్యతరగతి మహిళలకు కనీసం ఒక్క పండుగ రోజైనా సంతోషం కలిగించే సంక్షేమ కార్యక్రమంగా దీన్ని ప్రభుత్వం రూపుదిద్దిందని అన్నారు. చీరల పంపిణి కార్యక్రమంలొ భాగంగా ఆదివారం 46 వేల మంది డ్వాక్రా మహిళలకు మొదటి విడతగా చీరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం మొత్తం మీద 46 వేల మంది డ్వాక్రా మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలను అందిస్తున్నాం. లబ్ధిదారుల వివరాలను పూర్తిగా ధ్రువీకరించి పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుంది. రెండో విడతలో అర్హులైన ప్రతి మహిళకు చీర తప్పకుండా పొందేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

**పారదర్శక విధానాల పట్ల కట్టుబాటు**

ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ఎవరి ప్రభావానికి గురికాకుండా నేరుగా ప్రజలకు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమంపై కోతల కంటే ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చడమే మా ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యంగా మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యతను ఇస్తూ అవకాశాలు కల్పిస్తున్నాం అని అన్నారు.

**మహిళా శక్తి ద్వారా సమన్వయం**

ఇందిరమ్మ చీరల పంపిణీకి సంబంధించి ఇందిరా మహిళా శక్తి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**ప్రజలలో హర్షం**

చీరలను స్వీకరించిన మహిళలు తెలంగాణ ప్రభుత్వంపై సంతోషం వ్యక్తం చేశారు. పండుగ సందర్భాల్లో ఇలాంటి కార్యక్రమాలు తమ కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సహాయంతో సమూహాల కార్యకలాపాలు మరింత బలపడుతున్నాయని తెలిపారు.

**రాబోయే కాలంలో మహిళల ఆరోగ్యం, ఉపాధి, స్వయం ఉపాధి**

శిక్షణ కార్యక్రమాలతో కూడిన మరిన్ని పథకాలను ప్రభుత్వంతో కలిసి ప్రజలకు అందించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సంక్షేమం చేర్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజల ఆశలు, అభిలాషలు నెరవేర్చేందుకు మేము శ్రమిస్తాం అని జారే తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక అధికారులు నాయకులు కార్యకర్తలు స్వయం సహాయక సంఘాల మహిళలు భారిగా పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు





**చర్య, భద్రాద్రి కొత్తగూడెం:**పాల్వంచ పట్టణంలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సెంటర్ నందు స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం 6 గంటలకు స్థానిక దమ్మపేట సెంటర్ నుంచి నటరాజ్ సెంటర్ అల్లూరి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ కు 2 రన్ ను ముఖ్యఅతిథిగా హాజరైన స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య గారు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు కేకును కట్ చేసి ప్రతిజ్ఞ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గల ఆటో స్టాండ్ యందు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ ప్రతిజ్ఞ దివాస్ అనగా జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి పుట్టినరోజును స్వేరోస్ దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ దివాస్ గా జరుపుకోవటం ఆనువాయితీగా వస్తుంది. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లి సామాన్యులను సైతం విద్యను అందించి లివెరెస్ట్ నుండి సముద్ర గర్భంలోకి పిల్లలని పంపించిన గొప్ప యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారాని వారి పుట్టినరోజును దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం మాకు ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రకటించడం జరిగింది. ఈరోజున ప్రతి సంవత్సరం ఒక ప్రతిజ్ఞను తీసుకొని స్వేరోస్ అందరూ దేశ వ్యాప్తంగా దానిని అమలు చేస్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ గారు విద్య ద్వారానే పేద పిల్లల జీవితాలు మారుతాయని విశ్వసించిన మహానుభావుడు.మనం అందరం కలిసి, ప్రవీణ్ గారి ఆశయాలను కొనసాగిస్తూ"అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మ గౌరవం" అనే స్వేరోస్ ధ్యేయాలతో సమానత్వ సమాజ నిర్మాణం వైపు ముందుకు సాగుతు మహనీయులు కలలుగన్న కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జైభీమ్ రవీందర్, సీనియర్ స్వేరో తాళ్లూరి హరిబాబు, సీనియర్ స్వేరో ఇసనపల్లి నాగరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు వానపాకుల నాగరాజు, లాయర్ అశోక్, శేషు, రామ్ నివాస్, సాయిరాం,.పుష్ప, లికిత, భావన, త్రివేణి, దీపిక, చందన మరియు తదితర స్వేరోలు,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ లో సిపిఐ జనసేవాధల్ శిక్షణ

- **డిసెంబర్ 26న ఖమ్మం లో జరుగు బహిరంగ సభ కు సిద్ధం కండి**
- **కవాతు ను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ జిల్లా ఎస్ కే ఫహీమ్ దాదా**



**చర్య బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**సుజాతనగర్, జూలూరుపాడు మండలాల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం సుజాతనగర్ ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్లో ఉదయం 10 గంటలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ప్రారంభించారు. సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జూలూరుపాడు మండల సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, అధ్యక్షా జరిగిన సీపీఐ జనసేవాధల్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా హాజరై మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఖమ్మం నగరంలో కనివివి ఎరుగని రీతిలో 5 లక్షల మంది తో భారీ ప్రదర్శన , మీటింగ్ నిర్వహించనున్నామని, దీనికి 40 దేశాలనుండి ప్రతినిధులు , జాతీయ నాయకులు హాజరు కానున్నారని, దీనికి రెడ్ షర్ట్స్ వాలంటరీ ఎర్ర జెండా కవాతు, ముందు భాగాన నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పైడిత ప్రజల కోసం సిపిఐ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని, దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కుల మతాలపై రాజకీయాలు చేస్తున్న రాజకీయ నాయకులను ఎర్లతో సహా పీకే విధంగా యువత సిద్ధం కావాలని, వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూం, శిక్షణ శిభిర ఇన్స్ట్రక్టర్ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు మోతే కృష్ణ, రణధీర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజేష్, గణేష్,కుమారి కృష్ణ,నవీన్ భూక్యా శ్రీను, రవి, జంపన్న, తదితరులు పాల్గొన్నారు



# లేబర్ కోడ్‌లను వ్యతిరికించిన జాతీయ సంఘాలు

- జాతీయ సంఘాల అభిప్రాయం అడిగిన యాజమాన్యం
- సమావేశాన్ని వాకౌట్ చేసిన సంఘాలు
- సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నిరసన



**చర్చ, కొత్తగూడెం సింగరేణి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని వ్యతిరేకించారు. అనంతరం ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్‌లను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని కేంద్రంపై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తుందన్నారు. కార్మికులను 12 గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను మోదీ ప్రభుత్వం పెంచి పోషిస్తుంధని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో ఎఐటియుసి డిమాండ్ చేసింది. లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని లేనిపక్షంలో నిరవదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని జాతీయ సంఘాలు హెంచరించాయి. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి సామల రాము, ఎర్రగని కృష్ణయ్య, ఐఎన్‌టీయుసి నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, పీతాంభార, సిఐటియు, మంద నర్సింహారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు ఘన సన్మానం

- పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులు

**దక్కాలి తూము చౌదరి**





**చర్చ బ్యూరో,భద్రాద్రి కొత్తగూడెం :** కాంగ్రెస్ అధిష్టానం భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న ను నియమించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి హర్షం వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ను తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధేయత, సీనియారిటీ కలబోతే ప్రామాణికంగా భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలికి డీసీసీ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు ఈ పదవి ఇచ్చినందుకు సీఎం గౌ శ్రీ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు గౌ శ్రీ మహేష్ కుమార్ గౌడ్, రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి వర్యులు గౌ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కొంచం ఆలస్యమైన కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో పదవులు వస్తాయని, ఇందుకు నిదర్శనం గతంలో గ్రంధాలయ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు కు, నేడు డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న కు పదవులు దక్కడమేనన్నారు. పార్టీ నమ్మకంతో వీరికి పదవులు కట్టబెట్టిందని పేర్కొన్నారు. పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ నూతన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూణె శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, ఎండీ అఫ్సర్ ఖాన్, దళిత హక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, ముద్దంగుల.శేఖర్, బీసీ నాయకులు ఉయ్యూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, సత్తుపల్లి ,వేంసూరు మరియు పెనుబల్లి మండలాలకు చెందిన మొత్తం 114 లబ్ధిదారులకు 35,79,500 రూపాయలు విలువ గల సిఎంఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందించారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.సత్తుపల్లి పట్టణానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు 6,26,500 రూపాయలు విలువ గల సిఎంఆర్ ఎఫ్ చెక్కులు, సత్తుపల్లి మండలానికి చెందిన మొత్తం 31మంది లబ్ధిదారులకు 9,42,000 రూపాయలు విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు,వేంసూరు మండలానికి చెందిన మొత్తం 29 మంది లబ్ధిదారులకు 11,54,500 రూపాయలు విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు, పెనుబల్లి మండలానికి చెందిన మొత్తం 33 మంది లబ్ధిదారులకు 10,78,000 రూపాయలు విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించారు ఎమ్మెల్యే దం పతులు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి లబ్ధిదారులకు, ప్రజలకు వివరి ంచారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,సత్తుపల్లి పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, ఎఎంసి వైస్ చైర్మన్ లు, డైరెకర్స్,సత్తుపల్లి పట్టణం, మండలం, పెనుబల్లి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు...

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

- దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం
- డిసెంబర్ 2న ప్రారంభోత్సవం, బహిరంగ సభ
- సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు











**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి పరిశీలించారు. వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్‌ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవి ద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె. సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో గంధం హారికకు బంగారు పతకం





**చర్చ, కొత్తగూడెం:** హైదరాబాద్‌లో గత మూడు రోజులుగా జరిగిన ఎస్‌జియఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటిల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు నివాసి గంధం హరిక బంగారు పతకం సాధించింది. ఎస్‌జియఫ్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హరిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటిల్లో వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హరిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్‌పై ఆసక్తి చూపడంతో వ్యవసాయదారుడైన తండ్రి బాలరాజు, ప్రభుత్వ టీచర్ అయిన సూజత కూతురు హరికను ప్రోత్సహిస్తూ ప్రముఖ రెజ్లింగ్ కోచ్ కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ హరిక నేడు రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ అండర్ 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హరిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఛైర్మన్, న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యం అని గంధం హరిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ హరిక కృతజ్ఞతలు తెలిపింది.

## ఇందిరమ్మ చీరలు పంపిణి కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే





**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభంలో భాగంగా ఆదివారం రోజు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి పట్టణంలోని యంఆర్ గార్డెన్ లో సత్తుపల్లి, వేంసూరు మ రియు పెనుబల్లి మండలాలకు చెందిన డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు కల్లూరు సబ్ కలె క్టర్అజయ్‌యాదవ్. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు తాహశీల్దార్ లు, యంపి డిఓ లు,యండిఓలు,కల్లూరు ఎఎంసి చైర్మన్ నీరజా ప్రభాకర్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, 3 మం డలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు,సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మూడు మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ మహిళలు,డ్వాక్రా మహిళలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,యన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన దేవీ ప్రసన్న ను అభినందించిన

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- దేవి ప్రసన్నను శాలువా బొకేలతో సత్కరించిన కొత్వాల



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** ఇటీవల ఏఐసిసి ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. ఆదివారం ఆమె స్వగృహంలో దేవి ప్రసన్న ను శాలువా బొకేలతో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నిబద్ధత వలనే దేవి ప్రసన్నను అధిష్టానం ఎంపిక చేసిందన్నారు. నిబద్ధతతో పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషిచేసినందువలనే దేవి ప్రసన్నను డిసిసి అధ్యక్షురాలు గా అధిష్టానం ఎంపిక చేసిందని కొత్వాల అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, నాయకులు ఏనుగుల అర్జునరావు, వై వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న దేశీధారు మద్యం పట్టివేత



**చర్చ,రామగుండం:** మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీదారు మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. మద్యం విలువ సుమారు రూ.24,000 ఉంటుందన్నారు.ఈ కేసులో మహారాష్ట్ర లోని సిరొంచ తాలుకా అమరాజీ గ్రామానికి చెందిన సంజీవ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.అక్రమ మద్యం విక్రయాలు, రవాణా చేస్తే కఠినంగా చర్యలు తప్పవని అన్నారు.

## సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా... రామవరంలో 'సింధూరం' మొక్క నాటిన మొక్కల రాజశేఖర్



**చర్చ, కొత్తగూడెం:** భగవాన్ శ్రీ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణం రామవరం సత్యసాయి బాబా ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రశంసలు అందుకున్న సింగరేణియన్ కే.ఎన్. మొక్కల రాజశేఖర్, ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువాతో కలిసి సింధూరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా మొక్కల రాజశేఖర్ మాట్లాడుతూ సత్యసాయి బాబా చూపిన సేవామార్గం సమాజానికి దిశానిర్దేశం చేసిందన్నారు. పేద ప్రజలకు ఆరోగ్యం, విద్య, మంచినీళ్లు అందించడంలో ఆయన చేసిన సేవలు మరపురా నివన్నారు. మంచి సమాజ నిర్మాణానికి సేవాస్ఫూర్తి అవసరం అన్నారు. దర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొంటూ, ఎక్కువగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఉల్లిపాయ రసంతో ఈ ఇంటి చిట్కాలను పాటించి చూడండి.. మీ జుట్టు జన్మలో రాలదు


ప్రస్తుతం జుట్టు రాలిపోయే సమస్యతో అధిక శాతం మంది ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, దీర్ఘకాలికంగా పలు వ్యాధులు ఉండడం, మందులను వాడడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి జుట్టు రాలుతోంది. ఇక పురుషులకు అయితే బట్టతల సమస్య కూడా వస్తోంది. అయితే జుట్టు రాలే సమస్యకు ఉల్లిపాయ చక్కని



పరిష్కారాన్ని చూపిస్తుంది. ఉల్లిపాయను పలు ఇంటి చిట్కాల్లో పలు రకాలుగా ఉపయోగి ంచాలి. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్య ంగా ఉంటాయి. ఇతర జుట్టు సమస్యలు కూడా తొలగిపోతాయి. శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు చిట్లిపోవడం తగ్గుతుంది. తలలో ఉండే దురద, చుండ్రు నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఇందుకు గాను ఉల్లిపాయలను పలు రకాలుగా వాడాల్సి ఉంటుంది.జుట్టు సమస్యలను తగ్గించేందుకు ఉల్లిపాయలు బాగా పనిచే స్తాయి. కొన్ని ఉల్లిపాయలను తీసుకుని ముక్క లుగా కట్ చేసి అనంతరం వాటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా పట్టుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని నేరుగా జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా మర్దనా చేయాలి. ఉల్లిపాయ గుజ్జు మరీ ఘాటుగా ఉంటుందని భావిస్తే కొన్ని నీళ్లను కలిపి వాడవచ్చు. తరువాత 30 నిమిషాల పాటు ఆగి తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 2 సార్లు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటా యి. ఉల్లిపాయల్లో సల్ఫర్ అధికంగా ఉం టుంది. ఇది అన్ని రకాల జుట్టు సమస్యలను తగ్గిస్తుంది. దీంతో శిరోజాలు సురక్షితంగా ఉం టాయి. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గిపో తుంది.కొబ్బరినూనె లేదా తేనె, నిమ్మరసం మిశ్రమం..ఇక ఉల్లిపాయలతో కొబ్బరినూనెను కూడా కలిపి వాడుకోవచ్చు. ఉల్లిపాయలను మెత్తగా చేసిన తరువాత అందులో కొద్దిగా కొబ్బరినూనెను కలిపి మిశ్రమంగా మార్చాలి. దీన్ని తలకు బాగా మర్దనా చేయాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో 2 సార్లు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల అన్ని రకాల జుట్టు సమస్యల నుంచి బయట పడవచ్చు. శిరోజాలు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. తలలో ఉండే దురద సైతం తగ్గుతుంది. ఇక ఉల్లిపాయల గుజ్జులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి కూడా వాడవచ్చు. ఇది కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. అన్ని రకాల జుట్టు సమస్యలను తగ్గి ంచుకోవచ్చు.కలబంద గుజ్జుతో..ఉల్లిపాయల గుజ్జులో కలబంద గుజ్జును కలిపి జుట్టుకు రాస్తున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కలబందలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఉల్లిపాయలు, కలబంద మిశ్రమాన్ని జుట్టుకు రాస్తుంటే జుట్టులో ఉండే ఇన్ఫెక్షన్ తొలగిపోతుంది.


## మన శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని ఎలా గుర్తించాలి

సీజన్లు మారినప్పుడు, వాతావరణం మరీ చల్లగా ఉన్నప్పుడు, లేదా ఒకరి నుంచి మరొకరికి పలు వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయి. దగ్గు, జలుబు ఫ్లూ వంటివి ఈ కోవకు చెందుతాయి. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇవి త్వరగా వస్తాయి. రోజుల తరబడి అలాగే ఉంటాయి. ఒకవేళ తగ్గినా కొన్ని రోజులకు మళ్లీ వస్తుంటాయి. అయితే రోగాలు రాకుండా ఉండేందుకు గాను రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండడం అవసరం. రోగ నిరోధక శక్తి తగినంతగా లేకపోతే తరచూ రోగాల బారిన పడాల్సి ఉంటుంది. కరోనా సమయంలోనూ ఇమ్యూ నిటీ తక్కువగా ఉన్నవారిపైనే వైరస్ ఎక్కువగా ప్రభావం చూపించింది. అందువల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఎవరిలో అయినా సరే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని ఎలా తెలుస్తుంది..? రోగ నిరోధక శక్తిని పెంచుకో వాలంటే ఏం చేయాలి..? వంటి విషయాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే అలాంటి వారికి తరచూ దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. ఒక పట్టాన తగ్గవు. తగ్గినా మళ్లీ మళ్లీ వస్తాయి. తరచూ ఏదో ఒక అనారోగ్య సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే తీవ్రమైన ఒత్తిడి బారిన పడతారు. ఎవరైనా ఒత్తిడిని అధికంగా ఎదుర్కొం టున్న ట్లయితే వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని భావి ంచాలి. ఒత్తిడి లేదా డిప్రెషన్ అధికంగా ఉన్నవారిలో రోగ నిరోధక శక్తి క్రమంగా తగ్గుతుంది. దీంతో వారు తరచూ సీజనల్ వ్యాధుల బారిన పడుతుంటారు. తరచూ జీర్ణ సమస్యలు వస్తున్నా కూడా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని భావించాలి. ముఖ్యంగా ఇలాంటి వారికి పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉంటుంది. తిన్న వెంటనే విరేచనానికి వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ సమస్యలు కూడా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలియజేస్తాయి.గాయాలు, పుండ్లు మానడం..రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే గాయాలు, పుండ్లు మానడం కూడా



ఆలస్యం అవుతుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి ఇలా జరుగుతుంది. కానీ మీకు డయాబెటిస్ లేకపోయినా గాయాలు, పుండ్లు ఆలస్యంగా మానుతు న్నాయంటే మీలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని అర్థం చేసు కోవాలి. అలాగే ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటే తరచూ ఇన్‌ఫెక్షన్ల బారిన పడు తుం టారు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు లేదా బ్యాక్టీ రియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ఇవి రోగాలను కలగజేస్తాయి. ముఖ్యంగా తరచూ జ్వరం వస్తుంది. ఇవన్నీ ఇమ్యూనిటీ తక్కువగా ఉందనే విషయాన్ని తెలియజేస్తాయి.

## మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్‌ను ఇలా తయారు చేసుకుని రోజూ తినండి..



ంటి ఆహారాల్లో ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు. కూరగాయలను తాజాగా రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. అందుకనే చాలా మంది వెజిటబుల్ సలాడ్ రూపంలో కూరగాయలను తింటారు. అయితే వెజిటబుల్ సలాడ్‌ను ఎలా తయారు చేసుకోవాలి, ఇందులో ఎలాంటి కూరగాయలను ఉపయోగించాలి.. అన్న విషయాలు చాలా మందికి తెలియవు. కానీ దీన్ని చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. పైగా ఇందులో వాడే కూరగాయలు లేదా పదార్థాలు అన్నీ మనకు అందుబాటులో ఉండేవే. ఈ క్రమంలోనే ఇలా వెజిటబుల్ సలాడ్‌ను తయారు చేసి రోజూ తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వెజిటబుల్ సలాడ్ తయారీకి గాను 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్, 3 బేబీ కార్న్, 1 లేదా 2 టమాటాలు, 1 గ్రీన్ క్యాప్సికం, 1 పసుపు రంగు క్యాప్సికం, 2 క్యారెట్లు, 8 నుంచి 10 గ్రీన్ బీన్స్, 1 బ్రోకలీని తీసుకోవాల్సి ఉంటుంది. ఇక వెజిటబుల్ సలాడ్‌ను ఎలా తయారు చేయాలంటే.. మొదట బ్రోకలీని వేడి నీటిలో కొంత సమయం ఉడకబెట్టాలి. ఇది బ్రోకలీని మృదువుగా చేస్తుంది. ఇప్పుడు మిగతా కూరగాయలన్నింటినీ కట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని అందులో ఆలివ్ ఆయిల్ ను వేయాలి. ఆలివ్ ఆయిల్ లేకపోతే వెన్న లేదా నెయ్యిని కూడా ఉపయోగించవచ్చు. అనంతరం అందులో బేబీ కార్న్, అన్ని తరిగిన కూరగాయల ముక్కలను వేయాలి. తరువాత కొంచెం నీరు వేసి సలాడ్ ను తక్కువ మంట మీద ఉడికించాలి. మీరు ఈ సలాడ్‌ను 5 నిమిషాలు మాత్రమే ఉడికించాలి. నీరు చాలా తక్కువగా వేయాలి. నీరు ఆవిరి అయ్యే లోపు కూరగాయలు ఉడుకుతాయి. ఇలా సలాడ్ రెడీ అవుతుంది. అనంతరం అందులో రుచికి అనుగుణంగా ఉప్పు, నల్ల మిరియాల పొడి వేసుకోవాలి. అవసరం అనుకుంటే కాస్త నిమ్మరసం చల్లుకోవచ్చు. దీంతో వెజిటబుల్ సలాడ్ రెడీ అవుతుంది. దీన్ని వేడిగా ఉన్నప్పుడు తినేయాలి. ఈ వెజిటబుల్ సలాడ్‌ను రోజూ తయారు చేసి తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.బరువు తగ్గేందుకు..మిక్స్‌డ్ వెజిటెబుల్ సలాడ్‌లో వివిధ రకాల కూరగాయలు ఉంటాయి. కనుక దీన్ని తినడం ద్వారా మనకు రోజూ అన్ని పోషకాలు లభిస్తాయి.

## ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి

- వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**చర్చ బ్యూరో, ఖమ్మం :**ఈ నెల 29వ తేదీన, "తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది. కావున ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో ఈ రోజు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్





, ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ, నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధి విధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, జూలూరుపాడు మండల నాయకులు తాళ్లూరి రామారావు పురస్తపురవు రామకృష్ణ మరియు తదితర వైరా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానేరు చెక్ డ్యామ్ నాసిరకం కాంట్రాక్టు పనులతో కూలిందా

- ఇసుక మాఫియా కుట్ర చేసిందా విచారణ జరిపి నిగ్గు తేల్చాలి
- శంభునపల్లె చెక్ డ్యాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**చర్చ :- ప్రతినిధి కరీంనగర్ :**జమ్మికుంట మండలంలోని గుంపుల– శంభునపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని , ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై క్రిమినల్ యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. –శంభునపల్లి – గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభునపల్లి – గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ జరిపి పీ డి యాక్ట్ పెట్టాలి. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అట్టి పనుల రూపాయలను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూలిపోవడంతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం పంటల సాగునీరు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం వారన్నారు. చెక్ డ్యాం కూలిపోవడంతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

## మన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దంత విభాగం వైద్యులు మరియు వారి సిబ్బంది 43 నెలల నుండి రాష్ట్రంలో "తొలి స్థానంలో" నిలిచి జయకేతనం ఎగర వేస్తున్నారని తెలుపుటకు చాలా సంతోషంగా ఉంది



**చర్చ:- కరీంనగర్ :**ఇప్పుడు మా దంత విభాగంలోని దంత వైద్యులు ఇంకొక్కఅడుగు ముందుకు వేసి, గత తొమ్మిది నెలల నుండి రోడ్డు యాక్సిడెంట్ ద్వారా వచ్చే ట్రామా కేసులలో వివిధ రకాల ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్, కాస్మెటిక్ సర్జరీలు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా అద్భుతాలను సృష్టిస్తున్నారు అని తెలియజేయుటకు గర్విస్తున్నాను రెండు రోజుల క్రితం రోడ్డు యాక్సిడెంట్ లో ఎన్.శివకుమార్ అనే వ్యక్తి 32 సంవత్సరాలు (కరీంనగర్ నివాసి ) మన ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీకి రాగా డ్యూటీ డాక్టర్ తక్షణమే మన ఆసుపత్రిలో దంత



విభాగంలోని ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్ గారిని పిలవడం ,డాక్టర్ గారు వచ్చి పరీక్షించి, దవడ విరిగినదని నిర్ధారించి, మర్నాడు సర్జరీ చేయడం జరిగింది. ఈ సర్జరీలో పాల్గొన్న వైద్య బృందంమాక్సిలోఫేషియల్ సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్,ఇఎన్టి సర్జన్ డాక్టర్ సందీప్ రెడ్డి,మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వి చంద్రశేఖర్ , డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ సంగీత, ఫిజీషియన్ డాక్టర్ నవీన మరియు వారి బృందందంత విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఈ రణధీర్ గారి పర్యవేక్షణలో సర్జరీ చేయడం జరిగింది

ఇంతే కాకుండా మన ఆసుపత్రిలో 9 నెలలు నుండి వివిధ నోటి శస్త్ర చికిత్స చేసిన వివరాలు బయాప్సీ53ట్రామా 42

ఓడోంటోజెనిక్ కెరటోసిస్ట్ 10 డెంటిజరస్ సిస్ట్ 12


అమెలబ్లాస్టోమా.4 ఓరోఫేషియల్ బర్న్స్ 10

లుడ్విగ్స్ అంజైనా . 26

అదే విధంగా ఓడోంటోజెనిక్ కెరటో సిస్టు, అమెలబ్లాస్టోమా, సెల్యులైటిస్,మరియు స్పేస్ ఇన్ఫెక్షన్స్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులకు విభాగంలోని వైద్యుల వారి సహకారంతో పూర్తి ఉచితంగా శస్త్రచికిత్స చేస్తున్నాముబయాప్సీ ద్వారా " ఓరల్ క్యాన్సర్ " కేసు స్క్రీనింగ్ చేస్తున్నాముకావున ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి మాన వసేవే-మాధవసేవవివేకానందుని అభిప్రాయంలో మానవాళి పట్ల ప్రేమ అనేది భగవంతుని ఆరాధన. పవిత్రంగా ఉండడం మరియు ఇతరులకు మేలు చేయడం ఇదే అన్ని పూజల సారాంశం...

## శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్...

- శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక..
- ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు... కిక్కిరిసిన దేవాలయం...








**చర్చ :- బ్యూరోకరీంనగర్ :**తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మో గింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడు కల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గ నిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమములు, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# రెచ్చిపోయిన వైసీపీ నేత



**అనంతపురం,నవంబరు 23 :** అనంతపురం పట్టణంలో వైసీపీ నేత సత్యనారాయణ రెడ్డి హల్‌చల్ చేశారు. ఓ ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆయన ధ్వంసం చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఆస్పత్రిని అప్పగించాలని దాదాపు 30 మంది రౌడీమూకలతో బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలతను సత్యనారాయణ రెడ్డి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆస్పత్రిని ఆయన తన అనుచరులతో ధ్వంసం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. హాస్పిటల్లోని సీసీ కెమెరాలు పగలగొట్టి ఫర్నిచర్, ఏసీలు, ఐసీయూ అద్దాలు, లిఫ్ట్‌ను పూర్తిగా ధ్వంసం చేశారని ప్రచారం జరుగుతోంది.వైసీపీ మూకల దాడితో దాదాపు రూ.3 కోట్లు నష్టం వచ్చిందని కన్నీరు పెట్టుకున్నారు బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలత. అయితే, సాయినగర్‌లోని మూడో క్రాస్‌లో నూతనంగా నిర్మించిన హాస్పిటల్లో భాగస్వాములుగా ఉన్నారు శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, లాయర్ శ్రీలత, వైసీపీ నేత, లాయర్ సత్యనారాయణ రెడ్డి. సదరు హాస్పిటల్ నిర్మించిన తర్వాత తనకే అప్పగించాలని భాగస్వాములపై బెదిరింపులకు సత్యనారాయణ రెడ్డి దిగినట్లు సమాచారం. మరో మూడు రోజుల్లో హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని.. ఈ సమయంలో హాస్పిటల్‌ను ధ్వంసం చేశారని బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలత ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సత్యనారాయణ రెడ్డిపై బాధితురాలు అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# రైవాడ డ్యామ్‌లో పడవ బోల్తా ముగ్గురు మృతి



**అల్లూరి సీతారామరాజు జిల్లా, నవంబర్ 23:** అనంతగిరి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. జీనబాడు సమీపంలోని రైవాడ డ్యామ్‌లో ఓ పడవ బోల్తాపడి.. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఈ ఘటనలో ఇప్పటివరకూ ఒకరి మృతదేహం లభించగా.. మిగిలినవారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు అధికారులు. ప్రమాదానికి ముందు పడవలో మొత్తం నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. అయితే, ప్రమాదవశాత్తూ పడవ బోల్తాపడగా ముగ్గురు గల్లంతయ్యారు.కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, గత ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టగా ఒకరి మృతదేహం లభించింది. మరో ఇద్దరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు పోలీసులు. అయితే, గల్లంతైన వారిని అధికారి గోవిందనాయుడు, అరసాడ ప్రదీప్, రాయగడ శరత్ గా గుర్తించారు. వారంతా సివిని గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మరోవైపు బాధిత కుటుంబాలు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఏలూరు జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**ఏలూరు, నవంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలో పర్యటన ఖరారైంది. సోమవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాథపురంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆయన దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఐఎస్ జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు.అంతకు ముందు సోమవారం ఉదయం 10 గంటలకు విమానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మధ్యాహ్నం 12. 00 గంటలకు ఆయన ఐ.ఎస్. జగన్నాథపురం చేరుకుంటారు. ఇక్కడి కార్యక్రమం పూర్తయిన తర్వాత రోడ్డు మార్గం ద్వారా మళ్లీ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌కు పవన్ కల్యాణ్ బయలుదేరి వెళ్తారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంతోపాటు పరిసర ప్రాంతాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# అంధ మహిళల క్రికెట్ టీమ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు లోకేశ్




**అమరావతి, నవంబర్ 23:** అంధుల టీ 20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం నేపాల్‌లో జరిగిన ఫైనల్స్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ టీమ్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ .. కంగ్రాట్స్ చెప్పారు. ఈ మేరకు తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు.అంధ మహిళల క్రికెట్ టీమ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు , లోకేశ్నేపాల్‌లో జరిగిన ఫైనల్స్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

# రిజర్వేషన్ల జోరు సంక్రాంతి కష్టాలు షురూ



సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు.. తెలుగు ప్రజల్లో ఎక్కడలేని జోష్ వస్తుంది. ఇక ఏపీలో ఈ పండుగకు ఉన్న ప్రాధాన్యమే వేరు. సంక్రాంతి ముగ్గులు, కోడి పందేలు, ఎడ్ల పందేలు, పతంగులెగరేయటం వంటివి పోటాపోటీగా సాగుతుంటాయి. ఉపాధి నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లిన వారూ.. ఈ పండుగ కోసం సొంతూళ్లకు చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఈ సారి చాలాముందే ప్రయాణికులు తీవ్రంగా రవాణా కష్టాలను ఎదుర్కొంటున్నారు. బస్సులు, రైళ్లు సహా విమానాల్లోనూ రిజర్వేషన్లు దాదాపుగా ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక ప్రైవేట్ ట్రావెల్స్.. ఇదే అదనుగా భావించి విపరీతంగా ఛార్జీలను పెంచేస్తున్నాయి.500 దాటిన వెయిటింగ్ లిస్ట్ 2026 జనవరి 14న సంక్రాంతి పండుగ. దానికి ముందు రోజు భోగి. అంతకముందు 10, 11వ తేదీన రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో.. 9వ తారీఖు నుంచే ప్రయాణికులు పోటీపడి టికెట్లు బుకింగ్స్ చేసుకుంటున్నారు. దీంతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తై.. భారీగా వెయిటింగ్ లిస్ట్ చూపిస్తోంది. కొన్ని ముఖ్యమైన రైళ్లలో ఈ వెయిటింగ్ లిస్ట్ ఏకంగా 500 దాటేసింది. టికెట్ లభించే అవకాశం లేని మరికొన్ని రైళ్లలో 'రిగ్రెట్' అని కనిపిస్తోంది. బస్సుల్లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొంది.హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, నరసాపురం, కాకినాడ, రాజమండ్రి మొదలగు ప్రముఖ ప్రదేశాలకు జనవరి 9-13 వరకు వెయిటింగ్ లిస్ట్ పూర్తైంది. హైదరాబాద్ నుంచి తిరుపతి, చిత్తూరుకు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌లోబీ జనవరి 10, 11న, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో 10, 12న 'రిగ్రెట్' అని చూపిస్తోంది. వందేభారత్, గరీబ్‌రథ్ వంటి రైళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రైళ్లే కాకుండా బస్సుల్లోనూ ప్రయాణాలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఆర్టీసీ బస్సుల్లో ఏపీ వైపు వెళ్లే చాలా బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తయ్యాయి. ప్రయాణికుల డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటూ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు విపరీతంగా ఛార్జీలు పెంచాయి. విమానాల్లోనూ. ప్రయాణికుల తాకిడికి విమాన టికెట్ల ధరలకూ రెక్కలొచ్చాయి. జనవరి 10, 11న టికెట్ రేట్లు 50 శాతానికి పైగా పెరిగాయి. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి విమాన టికెట్ సుమారుగా రూ.4,600 నుంచి రూ.4,900 ఉంటుంది. కానీ, సంక్రాంతి వేళ రూ.7వేల నుంచి రూ.10వేలు దాటింది. వాస్తవానికి ప్రయాణికుల రద్దీ రైల్వే సంస్థ, ఆర్టీసీలు ప్రత్యేక సర్వీసుల ద్వారా రద్దీని నియంత్రించాలి. కానీ ఆయా సంస్థలు ఇలాంటి చర్యలేవీ చేపట్టకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# అవసరమైతే రాజకీయ పార్టీ పెడతా: విజయసాయిరెడ్డి



**శ్రీకాకుళం, నవంబర్ 23:** తన రాజకీయ జీవితంపై మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి తనకు ఏ రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని.. అవసరమైతే పార్టీ పెట్టడానికి తాను వెనకాడబోనని తేల్చి చెప్పారు. తనపై చాలా ఒత్తిళ్లు వచ్చాయని.. వాటికి ఏమాత్రం తలొగ్గలేదని స్పష్టం చేశారు. తన విషయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయన్ని డైవర్ట్ చేస్తోందని అభిప్రాయపడ్డారు. నిబద్ధత లేని వారి మాటలు వినవద్దని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు విజయసాయిరెడ్డి హితవు పలికారు. ఆదివారం శ్రీకాకుళంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీ నుంచి తనకు పిలుపు రాలేదన్నారు.ఏపీలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, వైఎస్ఆర్ పేరుతో జిల్లాలు ఉన్నాయని.. కానీ సైరా నరసింహారెడ్డి పేరుతో జిల్లా లేదని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాకు సైరా నరసింహారెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సూచించారు. అలా చేస్తే ఒక స్వాతంత్ర్య సమరయోధుడిని గౌరవించినట్లు అవుతుందన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానన్నారు.చాలా మంది తనపై చాలా సెటైర్లు వేస్తున్నారని.. ఎవరూ ఎన్ని అనుకున్నా తాను ప్రస్తుతం రైతును మాత్రమేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తనకు 20 ఏళ్ల స్నేహం ఉందన్నారు. తాను ఎప్పుడు పవన్ కల్యాణ్‌ను విమర్శించలేదన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని ఈ సందర్భంగా సాయిరెడ్డి తెలిపారు.

# శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు బాబా ప్రతిరూపం



శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భార త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ (ఆదివారం) శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని ప్రశంసించారు. కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటిచెప్పారని అన్నారు. బాబా ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని తెలిపారు.తెలుగు గంగ కెనాల్ ద్వారా తమిళనాడులోని చెన్నై ప్రజలకు తాగు నీటిని అందించారని వెల్లడించారు. విద్య, వైద్యం, సామాజిక సేవల విషయంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ కృషి మరువలేనిదని అన్నారు. దేశ విదేశాల్లో బాబా సిద్ధాంతాలు అమలవుతున్నాయని తెలిపారు. ఇక, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' దేవుళ్ల ఎక్కడో ఒకచోట అవతరిస్తారు.సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి. ఆయన శత జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' సత్యసాయిబాబా మనుషుల్లో దేవుడిని చూశారు. బాబా స్ఫూర్తి అందరిలో కనిపిస్తోంది. ప్రేమతో ఏదైనా సాధించ వచ్చని సత్యసాయి బాబా నిరూపించారు. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులు సత్యసాయి ట్రస్టు చేసింది' అని అన్నారు.

# ఏపీలో గనుల సీనరేజీ పాలసీ సరళీకృతం



**ఒంగోలు (ప్రకాశం జిల్లా), నవంబర్ 23:** ఒంగోలు పట్టణంలో ప్రకాశం జిల్లా మైన్స్ అండ్ జియాలజి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి కొల్లు రవీంద్ర భూమి పూజ నిర్వహించారు. ఏపీలో గనుల సీనరేజీ పాలసీ తెస్తున్నామని.. అన్ని జిల్లాల్లో మైనింగ్ కార్యాలయాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.అనంతరం మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర పలు అంశాలు ప్రస్తావించారు. 'జగన్ ప్రభుత్వంలో మైనింగ్‌లో దోచుకున్నారు. గత ప్రభుత్వంలో మైనింగ్‌పై ఆధారపడిన వాళ్లకి ప్రతిరోజు దిన దిన గండంగా గడిచింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా ముందుకెళ్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో బలవంతంగా లాక్కున్న మైన్స్‌ని తిరిగి ప్రారంభించాం. ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఇసుక అందుబాటులో లేని ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తున్నాం.' అని మంత్రి తెలిపారు.విశాఖలో జరిగిన సమ్మిట్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. 'గత ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులను తరిమేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్టుబడిదారులకు సీఎం చంద్రబాబు తిరిగి నమ్మకం కలిగించారు. ప్రకాశం జిల్లాలో కూడా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు రాబోతున్నాయి. వచ్చిన పెట్టుబడులతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది. గనుల సీనరేజీ పాలసీని గత ప్రభుత్వంలో తీసుకువచ్చారు.దాన్ని సరళీకృతం చేస్తాం. నకిలీ మద్యం వ్యవహారం దురదృష్టకరం. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చెయ్యాలని దురుద్దేశంతో నకిలీ మద్యం తయారు చేశారు. మద్యంలో గతంలో వాళ్ళు చేసిన స్కాం బయటకి తీస్తున్నాం. కీలకమైన వ్యక్తుల అరెస్టులు జరుగుతున్నాయి. నకిలీ మద్యం కేసులో సిట్ విచారణ జరుగుతోంది. అందులో ఎంతటి వారున్నా వదిలిపెట్టే సమస్య లేదు. మద్యం షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్ పెట్టాం. బార్ కోడ్ స్కానింగ్ పెట్టిన తరువాత నకిలీ బాటిల్స్ బయటపడలేదు.' అని మంత్రి చెప్పారు.కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయ్ కుమార్, ఉగ్ర నరసింహ రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రాంబాబు రాజు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

# మావోలను కస్టడీకి కోరుతున్న బెజవాడ పోలీసులు



విజయవాడ, నవంబర్ 23: బెజవాడ పోలీసులకు చిక్కిన మావోయిస్టులను వారం రోజులు కస్టడీ కోరేందుకు విజయవాడ పోలీసులు సమాయత్తమవుతున్నారు. మావోల కదలికలు, తదితర సమాచారం సేకరించేందుకు, దీనిపై లోతైన విచారణ జరపటానికి పోలీసులు ఈ నిర్ణయానికి వచ్చారు. కృష్ణాజిల్లా పోలీసులు అరెస్ట్ చేసిన మొత్తం 28 మంది మావోయిస్టులను 3 దఫాలుగా పోలీసులు కస్టడీ కోరనున్నారు. మొదటగా 10 మందిని కస్టడీ కోరుతూ రేపు పిటిషన్ వేయనున్నారు.ఇలా ఉండగా, కృష్ణా జిల్లా పోలీసులు గత కొద్ది రోజులుగా నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో మొత్తం 28 మంది మావోయిస్టు నేతలు, క్యాడర్‌లను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో నలుగురు సీనియర్ మావో నాయకులు కూడా ఉన్నారు. ఇప్పుడు పోలీసులు ఈ నలుగురి సహా మొత్తం 28 మందినీ పోలీస్ కస్టడీకి తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. త రెండు నెలలుగా ఏపీలో మావోయిస్టు కార్యకలాపాలు తగ్గినట్టు కనిపించినా, లోపల రీ-ఆర్గనైజేషన్ జరుగుతోందన్న నిఘా రిపోర్టులు ఆధారంగా గ్రే హౌండ్స్, ఏపీ స్పెషల్ పార్టీ, ఆక్టోపస్ బృందాలు కలిసి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించాయి. పాడేరు డిపో నుంచి వివిధ సర్వీసులను కుదించారు. నైట్ హాల్ట్ బస్సులను మండల కేంద్రాలకే పరిమితం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు వెళ్లే ఉచిత బస్సును అవుట్ పోస్టు వరకే నడిపేందుకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో భద్రాచలం, రంపచోడవరం సర్వీసులు రద్దు చేసినట్లు అల్లూరి జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు.తాజా అరెస్టులతో ..(నవంబర్ 24) మొదటి దఫాలో మొదటి 10 మంది కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.అరెస్టయిన వారిలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఉన్నారు. వీరి ద్వారా మావోల రహస్య స్థావరాలు, ఆయుధ డంపులు, ఫైనాన్స్ ఛానెళ్లు, కొత్త రిక్రూట్‌మెంట్ నెట్‌వర్క్ గురించి లోతైన సమాచారం సేకరించాలి. ఇటీవల ఏపీ-తెలంగాణ-ఒడిషా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోల కదలికలు పెరిగాయన్న నిఘా నివేదికలు ఉన్నాయి. ఈ తరుణంలోనే పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.నవంబర్ 24 : మొదటి బ్యాచ్ %-% 10 మంది, నవంబర్ 26, 28 తేదీల్లో మిగతా 18 మందిని కస్టడీకి కోరబోతున్నారు. అరెస్టయిన వారిలో మహిళలు, విద్యార్థులు, మాజీ ఉద్యమకారులు కూడా ఉన్నారని, వీరంతా కృష్ణా-గుంటూరు-పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో దాగి ఉంటూ పార్టీ పనులు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# డేట్లు, డెడ్‌లైన్లు మార్చడం తప్ప ఏం చేస్తున్నారు



హైదరాబాద్ :నెల రోజుల్లో సనత్ నగర్ టిమ్స్ నుంచి రోగులకు వైద్య సేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించి నేటితో నెల పూర్తయ్యిందని మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. ఈరోజు ప్రారంభిస్తున్నట్లా లేదా ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా అని ప్రశ్నించారు. కోతల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మీరు చేస్తున్న కృషి శూన్యమని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంపై రెండేళ్లుగా డేట్లు, డెడ్ లైన్లు మార్చడం తప్ప మీరు చేస్తున్నదేం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తే తనికెళ్ళ భరణి చెప్పే కవిత్వం లాగా చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్ళీ మళ్ళీ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.సనత్ నగర్, ఆల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ జాప్యం చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందని హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అని చెప్పడానికి నగరానికి నలువైపులా పూర్తి కాకుండా ఉన్న టిమ్స్ ఆస్పత్రులే నిదర్శనమని అన్నారు. ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయకుండా, పేదలకు వైద్యం అందించకుండా క్రిమినల్ నెగ్లిజెన్స్ కు పాల్పడుతున్నది ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.కరోనా తర్వాత వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్.. హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులకు రూపకల్పన చేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఏప్రిల్ 26, 2022 నాడు దేశ చరిత్రలోనే ఒకే రోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులకు శంకుస్థాపన చేసి రికార్డు సృష్టించారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు శరవేగంగా జరిగిన ఆసుపత్రుల నిర్మాణ పనులు కాంగ్రెస్ రాగానే నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రులు పూర్తయితే కేసీఆర్ ఎక్కడ పేరు వస్తుందో అనే కురచ బుద్ధితో రేవంత్ రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగానే టిమ్స్ ఆసుపత్రులను పూర్తి చేయడం లేదని అన్నారు.కమీషన్ల కోసం రెండేళ్లుగా పనులు పూర్తి చేయకుండా, వైద్య సేవలు అందకుండా ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నది రేవంత్ ప్రభుత్వమని మండిపడ్డారు.మొన్న అక్టోబర్ 3నాడు బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము కొత్తపేట టిమ్స్ ఆసుపత్రి సందర్శించి, ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయడంతో ప్రభుత్వ వైఫల్యాన్ని నిలదీశామని హరీశ్‌రావు గుర్తుచేశారు. హడావుడిగా సమీక్షలు నిర్వహించి, ఆసుపత్రి ప్రారంభ తేదీలు ప్రకటించిన మంత్రులు ప్రజల తరుపున ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున మేం టిమ్స్ ఆసుపత్రి సందర్శించి నెలన్నర రోజులు గడిచినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పనులు త్వరితగతిన చేపడుతామని సాక్షాత్తూ మంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయిందని అన్నారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ మీద నోరుపారేసుకోవడం మానేసి, రాజకీయ కక్ష సాధింపు చర్యలను పక్కనపెట్టి టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పేదలకు సైతం అత్యున్నతమైన వైద్యం అందాలనే ఆలోచనతో కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు.

# ధర్మయుద్ధం సభకు పోటెత్తిన ఆదివాసీలు




ఆదిలాబాద్, నవంబర్ 23: ఉట్నూర్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆదివాసీల ధర్మ యుద్ధం బహిరంగ సభకు ప్రజలు పోటెత్తారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో గ్రౌండ్‌లో జరుగుతున్న మహాసభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. గత అనుభవాల దృష్ట్యా ఈ మహాసభను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య నిర్వహిస్తున్నారు. ఉట్నూర్ వైపు వెళ్లే అన్ని రహదారులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసీఫాబాద్ మార్గాల్లో ప్రయాణించే వాహనాలను గుడిహత్నూర్ క్రాస్ రోడ్డు వద్ద నిలిపివేశారు. వీటిని నిర్మల్ వైపు దారి మళ్లించారు.రాష్ట్ర శాంతి భద్రతల డీజీ మహేశ్ భగవత్ శనివారం నుంచి ఉట్నూరులోనే ఉండి బందో బస్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలు తప్పు మరొకరు ఈ ప్రాంతంలోకి రాకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ఏకైక డిమాండ్ ఎప్పటి నుంచో చేస్తున్నారు.ఆ తర్వాత ఈ ఉద్యమం కాస్తా చల్లబడినట్లు కనిపించినా కూడా.. ఇటీవల కాలంలో ఆదివాసీల నేతలు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. అందుకోసం ఆదివాసీ సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చాయి. తమకు రావాల్సిన రిజర్వేషన్లను దొడ్డి దారిన లంబాడాలు దోచుకుంటున్నారని ఆదివాసీల నేతలు ఆరోపిస్తున్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే దాక తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేస్తున్నారు.

# బీసీలకు ఉన్న రిజర్వేషన్లు రాకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు




హైదరాబాద్ :బీసీలకు ఉన్న రిజర్వేషన్లు కూడా రాకుండా సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసాధ్యమని అన్నారు. ట్రిపుల్ టెస్ట్ పూర్తి చేయకుండా రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచలేవని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా కాంగ్రెస్ మోసం చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ బదులు ప్లానింగ్ శాఖ ద్వారా కులగణన చేశారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ కులగణన చెల్లదని చెప్పారు. రాజకీయంగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. బీసీల వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం జీవో ఇచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన రెండో టెస్ట్ కాంగ్రెస్ సర్కార్ ఫెయిలైందని చెప్పారు. గవర్నర్, రాష్ట్రపతి దగ్గర బిల్లులు ఉండగా జీవోలు తెచ్చారని తెలిపారు. ఏదో రకంగా సాధిస్తారేమో అని బీఆర్ఎస్ కూడా మద్దతు పలికిందని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో కనీసం ప్రైవేటు బిల్లు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలో బీసీలు 51 శాతం ఉన్నారని తేలిందని అన్నారు. రేవంత్ సర్కార్ చేయించిన సర్వేలో 46 శాతానికే పరిమితం చేశారని తెలిపారు. పంచాయతీ ఎన్నిలకు ఇచ్చిన ఈ జీవో ఎక్కడా నిలబడదని అన్నారు. జీవోల ద్వారా ఎస్సీ, ఎస్టీలు.. బీసీల మధ్య ఘర్షణ పెట్టే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.ట్రిపుల్ టెస్ట్ పూర్తి చేయకుండా బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా అసాధ్యమని దాసోజు శ్రవణ్ అన్నారు. గుజరాత్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక బీసీ కోటా పెంపును కోర్టులు కొట్టేశాయని తెలిపారు. అయినా కూడా రేవంత్ రెడ్డి అదే పద్ధతిలో జీవోలు ఇస్తున్నాడని పేర్కొన్నారు.

# హ్యాకైన మంత్రుల వాట్సాప్ గ్రూపులు




హైదరాబాద్, నవంబర్ 23: తెలంగాణ ప్రభుత్వం ఎన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. రకరకాలుగా మోసాలు చేస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లను సైతం హ్యాక్ చేస్తూ సవాలు విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే మరొకటి చోటుచేసుకుంది. తెలంగాణలోని పలువురు మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులు హ్యాక్ అయ్యాయి. ఎస్‌బీఐ కేవైసీ పేరుతో ఏపీకే ఫైల్స్‌ను సైబర్ నేరగాళ్లు షేర్ చేశారు. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని మంత్రులు, జర్నలిస్టులకు ఎస్‌బీఐ పేరుతో సందేశాలు పంపి గ్రూపులను హ్యాక్ చేశారు. ఈ ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయొద్దని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.ఎస్‌బీఐ ఆధార్ అప్‌డేట్ పేరుతో హ్యాకర్లు ఏపీకే ఫైల్స్‌ను పంపి వాటిని ఓపెన్ చేసిన వెంటనే ఫోన్‌ను తమ నియంత్రణలోకి తీసుకుంటారు. అలా పలు మీడియా గ్రూపులు, సీఎంవో గ్రూపులు, డిప్యూటీ సీఎంవో గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు హ్యాకర్ల తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రుల పీఆర్వోల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లూ హ్యాక్ అయ్యాయని సందేశాలు వస్తున్నాయి. వాట్సాప్ గ్రూపులు హ్యాక్ అవుతున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.ఈ ఘటనతో సైబర్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సప్ గ్రూపులను సురక్షితంగా ఉంచారు. హ్యాకర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు సూచిస్తున్నారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో వాటిని ఓపెన్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.

# హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్ పేలి మహిళ మృతి



హైదరాబాద్ నగరంలోని మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమాన్‌గల్లీలో జరిగిన ఘోర గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఒక భవనం మొదటి అంతస్తులో జరిగిన ఈ ప్రమాదంలో సోనూ బాయ్ (40) అనే మహిళ దుర్మరణం పాలయ్యారు. ఆమె తల్లిదండ్రులు గోపాల్ సింగ్, లలితా బాయ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ విషాద ఘటన గురించి తెలియగానే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అక్కడికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.పునరావృతమవుతున్న ఎల్‌పిజి ప్రమాదాలు వంట గ్యాస్ (ఎల్పీజీ) వినియోగంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఎంతటి తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందో ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ఇటీవల హైదరాబాద్ శివారు ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఉదాహరణకు.. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని పద్మశాలీపురం సాయి కాలనీలో కూడా వంట గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. అదృష్టవశాత్తూ.. అక్కడ ఒక వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలంటే.. కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు.ప్రమాదానికి కారణాలు ఇవే.గ్యాస్ స్టవ్‌లు, రెగ్యులేటర్లు, పైపులు నాణ్యత లేకుండా లేదా పాతబడి ఉండటం వల్ల కూడా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. గ్యాస్ పైపులను ఎలుకలు కొరికి లీకేజీకి కారణం కావడం. వినియోగం తర్వాత రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయకపోవడం లేదా సిలిండర్‌ను సరిగ్గా అమర్చకపోవడం కూడా ఒక కారణం. ఇక చివరగా.. భద్రతా నియమాలు పాటించకపోవడంఅంటే.. గ్యాస్ సిలిండర్లను సరిగ్గా నిల్వ చేయకపోవడం వంటి కారణాలతో గ్యాస్ సిలిండర్ పేలే అవకాశాలు ఉన్నాయి.గ్యాస్ వాడుకలో తప్పక తీసుకోవాల్సిన జాగ్రత్తలు.మన ఇళ్లలో మనం వాడుకునే ఎల్పీజీ సురక్షితమైనదే అయినా. దాని నిర్వహణలో మనం పాటించాల్సిన కొన్ని ముఖ్య నియమాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ జాగ్రత్తలను పాటించడం ద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నుంచి తప్పించుకోవచ్చు. సరైన పరికరాలు వాడటం.. గ్యాస్ స్టవ్‌కు సిలిం డర్‌ను కలిపే రబ్బర్ గొట్టం (పైపు) నాణ్యమైనదై ఉండాలి. ప్రతీ 18 నెలలకోసారి లేదా రెండేళ్లకోసారి తప్పకుండా ఈ పైపును మార్చాలి. పైపుపై గడువు తేదీని పరిశీలించాలి. వంట పూర్తయిన వెంటనే.. కేవలం స్టవ్ నాబ్‌నే కాకుండా, సిలిండర్‌పై ఉన్న రెగ్యులేటర్‌ను కూడా తప్పకుండా ఆఫ్ చేయాలి. రాత్రి పడుకునే ముందు లేదా ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఇది చాలా ముఖ్యమైన పని.గ్యాస్ వాసన వచ్చిన వెంటనే భయపడకుండా.. వెంటనే తలుపులు, కిటికీలు తెరవాలి. గాలి బాగా ప్రసరించేలా చూడాలి. లీకేజీ వాసన వస్తే.. ఇంట్లోని విద్యుత్ స్విచ్‌లను (లైట్లు, ఫ్యాన్లు) అస్సలు వేయకూడదు. వాటి నుంచి వచ్చే చిన్న నిప్పు రవ్వ (స్పార్క్) కూడా పేలుడుకు కారణమవుతుంది. గ్యాస్ వాసన వస్తే.. వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసి, సిలిండర్ సరఫరా దారుకు లేదా అత్యవసర సేవలకు (అగ్నిమాపక దళం) సమాచారం ఇవ్వాలి. ఎప్పుడూ లీకేజీని అగ్గిపెట్టెతో పరీక్షించవద్దు.గ్యాస్ సిలిండర్ల నిల్వ విషయంలో కూడా కిచెన్‌లోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా చూడాలి. ఎల్పీజీ వినియోగంపై పూర్తి అవగాహన పెంచుకుంటేనే ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా మనం కాపాడుకోగలం.

# నిప్పంటించుకున్న ఘటనలో మరో ట్రాన్స్‌జెండర్ మృతి



హైదరాబాద్, నవంబర్ 23: హైదరాబాద్ బోరబండలో ట్రాన్స్‌జెండర్స్ నిప్పు అంటించుకున్న ఘటనలో మరొకరు మృతి చెందారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న మరో ట్రాన్స్‌జెండర్ హీనా(22) మృతి చెందింది. తెల్లవారుజామున హీనా మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు.రెండు రోజుల క్రితం ఇదే ఘటనలో కాలిన గాయాలతో చికిత్స పొందుతూ అప్సర అనే ట్రాన్స్ జెండర్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఓ బర్త్డే పార్టీలో రెండు ట్రాన్స్ జెండర్ గ్రూపుల మధ్య గొడవ జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ట్రాన్స్‌జెండర్ గ్రూప్స్ లీడర్ మోనాలిసా వద్దకు ఈ వివాదం వెళ్లింది.అయితే, మోనాలిసా ఓ గ్రూప్ సభ్యులను తిట్టి దాడి చేసిందని ఆరోపణలున్నాయి. దీంతో మోనాలిసాకు వ్యతిరేకంగా బోరబండ బస్ స్టాప్ వద్ద ట్రాన్స్ జెండర్స్ గ్రూప్ ధర్నా చేసింది. పోలీసులు వచ్చి అడ్డుకోవడంతో ఆ గ్రూపు సభ్యుల్లో ఇద్దరు పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకున్నారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ అప్సర, హీనా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

# బీసీ రిజర్వేషన్లపై మరో మోసానికి తెర తీసిన కాంగ్రెస్



హైదరాబాద్, నవంబర్ 23: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ మరో మోసానికి తెర లేపిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. తెలంగాణలో కులగణన ఎక్కడా సరిగ్గా జరగలేదన్నారు. కుల గణన సరిగ్గా జరగలేదని మరోసారి చేశారని.. అది కూడా పూర్తి స్థాయిలో జరగలేదని తెలిపారు. డెడికేషన్ కమిషన్ వివరాలు సైతం పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని చెప్పారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు హాజరుకాలేదని విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో దాసోజ్ శ్రావణ్‌తో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ. బీసీ బిల్లు అమలు కాకుండానే రేవంత్ సర్కార్ జీవో తెచ్చిందంటూ మండిపడ్డారు. బీసీల జీవోను కోర్టులో కొట్టేశారని తెలిపారు. శనివారం జీవో 46ను విడుదల చేశారని.. కానీ ఇది స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు చెల్లదని కుండ బద్దలు కొట్టారు.దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ.రేవంత్ సర్కార్ నమ్మించి.. బీసీలను తడి గుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై త్రీ బుల్ టెస్టు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెడికేషన్ కమిషన్ ద్వారా కుల గణన చెయ్యాలి కానీ ఈ ప్రభుత్వం అలా చెయ్య లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నా.. బీఆర్ఎస్ పార్టీ మీకు మద్దతు ఇచ్చిందని.. మరి మీరు ఏం సంధించారని అధికార పార్టీ నేతలకు ఈ సందర్భంగా దాసోజ్ శ్రావణ్ ప్రశ్నించారు. బిల్లులు, ఆర్డినెన్సుల పేరుతో నాటకాలు.. బయట పెయిడ్ బ్యాచ్‌తో పూలాభిషేకాలు చేయడం మీకే చెల్లిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పుడు జీవో 46 తీసుకొచ్చి మరో సారి బీసీలను మోసగిస్తున్నారంటూ దాసోజు శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు.పార్టీలోని బీసీ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక భేటీ.బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. బీసీ నేతల్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ గుర్తు లేని సర్పంచి ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే భూకంపం సృష్టిస్తామన్నారు. బీసీలను తక్కువ అంచనా వేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని.. మీ పీఠాలు కదిలి పోతాయని హెచ్చరించారు. బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే.. అవసరమైతే సర్పంచ్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయ్యాలని పిలుపునిస్తామన్నారు. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజు దీక్షా దివస్‌గా జరుపుతున్నామని వివరించారు.

# ఐబొమ్మ రవి నాలుగో రోజు విచారణలో కీలక విషయాలు




హైదరాబాద్, నవంబర్ 23: పెద్దఎత్తున సినిమాల పైరసీకి పాల్పడి నిర్మాతలకు వేల కోట్ల నష్టం మిగిల్చిన ఐబొమ్మ రవి కస్టడీ విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. 3వ రోజు కస్టడీలో భాగంగా ఐ బొమ్మ రవిని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను స్వయంగా విచారించారు.అయితే, చాలా వరకూ రవి.. పోలీసులకు సహకరించకుండా పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్టు తెలుస్తోంది. రవి ఉపయోగించిన సర్వర్లపై పోలీసులకు ఇంకా స్పష్టత రానట్టు సమాచారం. దీంతో ఎథికల్ హ్యాకర్‌ల సహాయం తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులు అడుగులు వేస్తున్నారు.రవి.. నెదర్లాండ్స్, ఫ్రాన్స్‌లో ఉపయోగించిన సర్వర్ ఐపీలు కూడా పోలీసులకు చిక్కలేదు. అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు రవి ఇంటికి వెళ్లగానే సర్వర్ మార్చినట్టు పోలీసులు నమ్ముతున్నారు. అటు, గేమింగ్ యాప్ నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై కూడా రవి నోరు మెదపనట్టు తెలుస్తోంది.రవి యూఎస్బీటీ ద్వారా జరిగిన లావాదేవీలను పరిశీలిస్తూ, వాటిపై ఇవాల్టి కస్టడీలో సమాధానాలు రాబట్టే అవకాశాలు ఉన్నాయి. లావిష్ లైఫ్‌కు అలవాటు పడ్డ రవి.. ప్రతి 20రోజులకు ఫారిన్ ట్రిప్స్ వెళ్తున్నట్టు గుర్తించారు. రవి ఇచ్చిన వివరాల ప్రకారం బ్యాంక్ అకౌంట్స్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.రవి స్నేహితుడు నిఖిల్, రవి చెల్లికి మధ్య పలుమార్లు మనీ ట్రాన్సక్షన్ జరిగినట్టు పోలీస్ విచారణలో తేలింది. ఇక, ఐదు రోజుల రవి పోలీస్ కస్టడీ రేపటితో ముగియనుంది.

# వరంగల్ కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం




వరంగల్: కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం చూపించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులకు బదులుగా తమ ఫొటోలతో ప్రైవేటు రేషన్ కార్డులు ముద్రించి పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపల్లిలో ఈ విచిత్ర ఘటన చోటుచేసుకుంది.రాష్ట్రంలో రేషన్ కార్డులను డిజిటల్ వర్షన్‌లోనే అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో కార్డు ఉంటే వాటిమీదనే బియ్యం, నూనె, చక్కెర, ఇతర నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు. దీంతో దీన్ని ఆసరాగా చేసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు.. రేషన్ కార్డులను తమ ప్రచారానికి అనుకూలంగా మార్చుకున్నారు. ఇటీవల కొత్తగా రేషన్ కార్డులు వచ్చినవారికి.. తామే సొంతంగా రేషన్ కార్డులను ముద్రించి ఇచ్చారు. ఇందుకోసం ఒక పెద్ద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇక్కడే కాంగ్రెస్ నాయకులు కొంచెం అత్యుత్సాహం చూపించారు.ఈ ప్రైవేటు రేషన్ కార్డులపై రాష్ట్ర, జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకుల ఫొటోలతో పాటు తమ ఫొటోలను కూడా ప్రింట్ చేయించాడు కాంగ్రెస్ పార్టీ గోపనపల్లి గ్రామ అధ్యక్షుడు నాగార్జున. బ్యాక్‌గ్రౌండ్‌లో కాంగ్రెస్ లోగో, తమ ఫొటోలతో ముద్రించి, పంపిణీ చేసిన రేషన్ కార్డులపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. నాగార్జునపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ప్రైవేటుగా రేషన్ కార్డులను ముద్రించి, పంపిణీ చేసినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం గమనార్హం.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
సోమవారం,
నవంబర్ 24, 2025


# పెద్దనోట్ల రద్దు, కోవిడ్ లాక్‌డౌన్‌ను తలపిస్తున్న ఎస్‌ఐఆర్

**న్యూఢిల్లీ:** వివిధ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో పలువురు బూత్ లెవల్ అధికారుల మరణాలకు బీజేపీని కాంగ్రెస్ తప్పుపట్టింది. పని ఒత్తిళ్ల కారణంగా బీఎల్ఓలు, పోలింగ్ అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. హడావిడిగా ఎస్ఐఆర్ అమలు చేయాలనుకోవడం గతంలో పెద్దనోట్ల రద్దు, కోవిడ్ 19 లాక్‌డౌన్ పరిస్థితిని గుర్తుచేస్తోందని విమర్శించింది.బీజేపీ 'ఓట్ చోరీ' ఇప్పుడు ప్రాణాంతకంగా మారిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శించారు. గత 19 రోజుల్లో 16 మంది బీఎల్ఓలు మరణించినట్టు మీడియాలో వచ్చిన వార్తను ఆయన షేర్ చేశారు. తీవ్రమైన పని ఒత్తిళ్లతోనే బీఎల్ఓలు, పోలింగ్ అధికారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.ప్రాణాలు కోల్పోయిన అధికారుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలియజేస్తున్నాను. క్షేత్ర స్థాయిలో అందుతున్న సమాచారం బట్టి మరణించిన వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చు. ఇది చాలా బాధాకరం. ఈ కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారు?' అని ఖర్గే ప్రశ్నించారు. అధికారాన్ని తస్కరించిన ఆనందంలో బీజేపీ ఉంటే, ఎన్నికల కమిషన్ మౌన



ప్రేక్షకుడిలా చూస్తోందని ఆయన ఆరోపించారు. హడావిడిగా, ఏమాత్రం ప్రణాళిక లేకుండా బలవంతంగా ఎస్ఐఆర్ అమలు చేస్తుండటం పెద్ద నోట్ల రద్దు, కోవిడ్-19 లాక్‌డౌన్ నాటి పరిస్థితిని తలపిస్తోందని విమర్శించారు. 'జరిగిందేదో జరిగింది. ఇక చాలు. ఇప్పటికైనా మనం మేలుకోని ప్రజాస్వామ్య మూలస్తంభాలను కాపాడుకోకుంటే మనల్ని ఎవరూ కాపాడలేరు. అమాయక బీఎల్ఓల మరణాలకు ఎస్ఐఆర్, ఓట్ చోరీపై మౌనం వహిస్తున్న వారే బాధ్యులు. మీ గళం వినిపించండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని ఖర్గే కోరారు.పశ్చిమబెంగాల్‌లోని నడియా జిల్లాలో బీఎల్ఓగా పనిచేస్తున్న ఒక మహిళ శనివారంనాడు తన నివాసంలో ఉరివేసుకుని కనిపించింది. ఎస్ఐఆర్ పని ఒత్తిళ్ల కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబసభ్యులు తెలిపినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజంగానే పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని అన్నారు. బీఎల్ఓ సూసైడ్ నోట్‌ను కూడా ముఖ్యమంత్రి షేర్ చేశారు. అయితే ఈ సూసైడ్ నోట్ అబద్ధమని బీజేపీ నేత రాహుల్ సిన్హా కొట్టివేశారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని రైసేన్, దమోహ్ జిల్లాల్లోనూ బీఎల్ఏ పనుల్లో ఉన్న ఇద్దరు టీచర్లు అస్వస్థత కారణంగా గత శుక్రవారం మరణించడం మరింత ఆందోళనకరంగా మారింది.

# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది ప్రశాంత్‌కిశోర్ సంచలన ఆరోపణలు

**బిహార్:** అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన అభిప్రాయాలకు, వెలువడిన ఫలితాలకు పొంతనేలేదన్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన? ఈ మేర వ్యాఖ్యానించారు. అయితే దీన్ని నిరూపించేందుకు మాత్రం తన వద్ద ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఎప్పటికైనా ఆధారాలు బయటకు వస్తాయని పీకే చెప్పుకొచ్చారు.బిహార్‌లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నవంబర్ 6,11 తేదీల్లో అధికారులు ఓటింగ్? ప్రక్రియ నిర్వహించారు. అయితే అందులో ప్రశాంత్‌కిశోర్ పార్టీ (జన్‌సురాజ్) ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలు తనను ఎంతో బాధపెట్టాయని ప్రశాంత్ కిశోర్ అన్నారు. అయితే ఎక్కడో ఏదో తప్పు జరిగిందని ఆయన భావిస్తున్నానని చెప్పారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని, అయితే ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల్లో చాలా విషయాలు సరిపోవడం లేదని వ్యాఖ్యానించారు.నేను ప్రజల పక్షానే ఉటాను!మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను ప్రశాంత్ కిశోర్ ఖండించారు. వచ్చే ఐదేళ్లు బిహార్?లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్



పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్‌డీఏ కూటమి రూ.10 వేలు అందజేయడంపై ఆయన విమర్శలు గుప్పించారు. బిహార్ 243 అసెంబ్లీ సీట్లకుగాను ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్‌పార్టీ 238 సీట్లకు పోటీ పడింది. అయితే ఒక్క నియోజకవర్గంలో కూడా విజయం సాధించలేదు. కేవలం 2 నుంచి 3 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. ఆయన పార్టీ అభ్యర్థులలో ఎక్కువ మంది డిపాజిట్లు కూడా గల్లంతు అయ్యాయి.అంతకుముందు ఓటమికి 100 శాతం తానే బాధ్యత తీసుకుంటానని ఇటీవల ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం కూడా చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం భితిహర్వా గాంధీ ఆశ్రమంలో మౌనవ్రతాన్ని చేపట్టారు. అది ఒకరోజు మొత్తం కొనసాగుతుందని ఆయన పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.ప్రశాంత్ కిశోర్ సంచలన ప్రకమరోవైపు ప్రశాంత్ కిశోర్ తన పార్టీకి సంబంధించి సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఐదేళ్లతో తాను సంపాదించే మొత్తంలో 90 శాతం పార్టీ కోసం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. జన్ సురాజ్ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు గత 20 ఏళ్లలో తాను సంపాదించిన అన్ని స్థిర, చరాస్తులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. బిహార్ ఎన్నికల్లో దాదాపు 150 సీట్లు వస్తాయని ఆశించారు.

# దిల్లీ బ్లాస్ట్: 2023 నుంచే బాంబర్ ఉమర్ సిద్ధం- స్కూల్‌లో జిలెటిన్ స్టిక్స్ లభ్యం

దిల్లీ ఎర్రకోట పేలుడు కేసును దర్యాప్తు చేసే కొద్దీ భారీ ఉగ్ర కుట్రలు బయటపడుతున్నాయి. తాజాగా ఆత్మాహుతి బాంబర్ ఉమర్ తనను తాను కరుడుగట్టిన ఉగ్రవాదులు బుర్హాన్ వానీ, జకీర్ మూసాకు వారసుడిగా భావించేవాడని దర్యాప్తులో తేలింది. అతడు 2023 నుంచే ఐఈడీల తయారీపై పరిశోధన చేస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. అతడు పేలుడు పదార్థాలతో చాలా ప్రయోగాలు చేసేవాడని పోలీసు వర్గాలు తెలిపాయి.మరోవైపు 'వైట్-కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో పాల్గొన్న వైద్యుల తీవ్రవాదం 2019లోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి పనిచేసే హ్యాండ్లర్లు ఉన్నత విద్యావంతులైన నిపుణులను పూర్తిగా డిజిటల్ మార్గాల ద్వారా ఉగ్రవాదులుగా తీర్చిదిద్దారని దర్యాప్తు అధికారులు తెలిపారు. నవంబర్ 10న పేలుడు పదార్థాలతో నిండిన కారును నడిపిన డాక్టర్ ముజమ్మిల్ గనై, డాక్టర్ అదీల్ రాథర్, డాక్టర్ ముజాఫర్ రాథర్, డాక్టర్ ఉమర్ టెర్రర్ సెల్ సభ్యులు ఫేస్‌బుక్, వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో చురుకుగా ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత వెంటనే 'టెలిగ్రామ్'లోని ప్రైవేట్ గ్రూపులకు మార్చి, అసలు బ్రెయిన్‌వాషింగ్ ఇక్కడి నుంచే ప్రారంభించారని వివరించారు.దాడులు, ఉగ్ర ప్లాన్ విషయంలో మిగిలిన వారితో అభిప్రాయభేదాలు రావడంతో మరో ఉగ్రవాది ఆదిల్ రాథర్ పెళ్లికి ఉమర్ హాజరుకాకపోయినట్లు గుర్తించారు.



కశ్మీర్‌లో ముఫ్తీ ఇర్ఫాన్ అరెస్టు విషయం తెలియగానే అక్టోబర్ 18న హడావుడిగా ఖాజీగుండకు వెళ్లి మిగిలిన తమ గ్రూప్‌లోని సభ్యులతో భేటీ నిర్వహించి వారిని అప్రమత్తం చేశాడు. ఫరీదాబాద్ ఉగ్రకుట్రలోని మిగిలిన సభ్యులైన ముజమ్మిల్, ముఫ్తీ ఇర్ఫాన్, ఆదిల్‌లు అల్‌ఖైదా భావజాలంతో పనిచేస్తుంటే, ఉమర్ మాత్రం ఐసిస్ తరహాలో పని చేయాలని భావించేవాడు. ఈ బృందంలో కొందరు అఫ్గానిస్థాన్‌కు కూడా వెళ్లేందుకు ప్రయత్నించినా విఫలమైంది. ముఖ్యంగా ఈ గ్రూపులో ఉమర్ లెక్కలేకుండా నిధులు ఖర్చుపెట్టడంపై అభిప్రాయభేదాలు ఉన్నాయి. ఈ నిధుల్లో అత్యధిక భాగం మహిళా సభ్యురాలైన డాక్టర్ షాహీన్ నుంచి లభించాయి.ఉగ్ర డాక్టర్ల గ్రూపు తమను తాము తాత్కాలిక అన్సార్ ఘజ్వతుల్ హింద్ సంస్థగా చెప్పింది. ఈ బృందానికి డాక్టర్ ఆదిల్‌ను అమీర్ (నాయకుడి గా)గా ఎంచుకొంది. ఇది భారత ఉపఖండంలో అల్‌ఖైదాకు అనుబంధంగా పనిచేస్తుంది. పోలీసులు కూడా ఈ ఉగ్రముఠాకు జైషే, అన్సార్ ఘజ్వతుల్ హింద్‌లతో సంబం ధాలున్నట్లు ధ్రువీకరించారు. ఈ ముఠాలోని ముజమ్మిల్ రష్యా తయారీ రైఫిల్‌ను రూ.5 లక్షలకు కొను గోలు చేసినట్లు గుర్తించారు. ఇందుకోసం డాక్టర్ షాహీన్ నెట్‌వర్క్‌లోని కాంటాక్ట్‌లను వాడుకొన్నాడు. ఆదిల్‌ను అరెస్టు చేసిన సమయంలో ఆ ఆయుధాన్ని ఓ లాకర్ నుంచి భద్రతా దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. దీంతో పాటు పేలుడు పదార్థాలను ఉంచడానికి కూడా షాహీన్ సాయంతో ముజమ్మిల్ ఓ డీప్ ఫ్రీజర్ కూడా కొనుగోలు చేశాడు. ఉష్ణోగ్రతకు ప్రభావితం అయ్యే రసాయనాలను దీనిలో భద్రపరిచేవారు. ప్రస్తుతం వీటిని ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయి. వీటి కొనుగోళ్లకు పుల్వామా దాడి కుట్రదారుడు ఉమర్ ఫరూఖ్ భార్య అఫ్రా బీబీ సాయం తీసుకున్నారు. అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ మేనల్లుడే ఈ ఫరూఖ్. ఇతడిని 2019లో భద్రతా దళాలు ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి.

# శబరిమల భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమం

**శబరిమల:** పవిత్ర కార్తిక మాసం ప్రారంభంతోనే లక్షలాది మంది భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దీక్షలను ప్రారంభిస్తారు. 41 రోజుల పాటు కఠిన నియమాలతో, నిష్ఠలతో మండల దీక్ష చేయడంతో మాలధారులు పునీతులవుతారు. ఈ క్రమంలోనే శబరిమలలోని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం అనేది అనవాయితీగా వస్తోంది. కేరళ రాష్ట్రంలో ఉన్న శబరిమలలో ఈ నెల 16వ తేదీ నుంచి అయ్యప్ప స్వామి దర్శనం మొదలైంది. ఈ నేపథ్యంలోనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను తీసుకువచ్చింది.శబరిమల భక్తులకు రైల్వేశాఖ గుడ్‌న్యూస్ : మండల దీక్షలు ఆచరిస్తున్న అయ్యప్ప స్వాములు అత్యధిక శాతం మంది రైళ్లలోనే మణికంఠుని దర్శనానికి శబరిమల వెళ్తుంటారు. దీక్షలో వెళ్లే స్వాములకు రైలు ప్రయాణంలో అనుకోకుండా ఏదైనా అనారోగ్యం తలెత్తినా, అత్యవసర వైద్యం లాంటిది అవ సరమైనా వెంటనే అందేవిధంగా రైల్వే శాఖ టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చింది. ఆ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే తర్వాత స్టేషన్‌లో రైల్వే వైద్యులు వెంటనే అప్రమత్తమై సేవలు



అందిస్తారు.రైలు ప్రయాణంలో ఇలా :అస్వస్థతకు గురైతే సహచర ప్రయాణికులు, ఫ్యామిలీ మెంబర్ల సహకారంతో ఆ బోగి నుంచే ప్రాథమిక వైద్యాన్ని పొందవచ్చు.సెల్‌ఫోన్‌లో 139 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వెంటనే సమాచారం ఇస్తే వైద్య సహాయం అందుతుంది.టికెట్ కలెక్టర్, ఆర్పీఎఫ్, రైల్వే సిబ్బందికి తెలియజేసినా వారి ద్వారా వెంటనే రైల్వే ఆసుపత్రి సిబ్బంది స్పందిస్తారు. తక్షణం ప్రథమ చికిత్స పెట్టె ద్వారా వైద్య సేవలందించి అవసరమైన మందులతో చికిత్సను చేస్తారు.అప్రమత్తత అవసరం : వాతావరణ మార్పుల కారణంగా జ్వరం, జలుబు, తలనొప్పి లాంటివి వస్తుంటాయని వివరించా రు. వీటి నివారణకు అవసరమైన మందులను వెంట తీసుకెళ్లడం ఉత్తమం. మధుమేహం (షుగర్), రక్తపోటు, గ్యాస్ తదితర సమస్యలున్నట్లయితే వాటికి సంబంధించిన మందులూ అందుబాటులో ఉంచుకోవాలి. వెచ్చని నీటిని తాగడంతో పాటు మరిచిపోవద్దు. సామూహిక స్నానాలు ఆచరించడంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలి.5 లక్షల మంది - స్పాట్ బుకింగ్ అప్డేట్! : ఈ ఏడాది నవంబర్ 16వ తేదీన ఆలయం తెరిచినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. నవంబర్ 21న ఒక్కరోజే 72 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. ఇక స్పాట్ బుకింగ్ విషయంలో అక్కడి హైకోర్టు కీలక సూచన చేసింది. నీలక్కల్ వద్ద స్పాట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. శబరిమలకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కోయంబత్తూర్ బేస్ క్యాంప్ నుంచి వచ్చిన 140 మంది ఆర్‌బృందం సన్నిధానంలో మోహరించింది.

# చండీగఢ్ బిల్లుపై తుది నిర్ణయం తీసుకోలేదు కేంద్రం వివరణ



**న్యూఢిల్లీ:** రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించిన బిల్లు తీసుకువచ్చే ఆలోచన ఏదీ కేంద్రానికి లేదని హోమ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. చండీగఢ్ చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన మాత్రమే కేంద్ర పరిశీలనలో ఉందని, అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదని వివరించింది.చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రతిపాదనగా ఉంది. అయితే దీనిని పంజాబ్‌లోని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర తాజా వివరణ ఇచ్చింది. చండీగఢ్ పరిపాలనా నిర్మాణంలో మార్పులు చేసే ఆలోచన ఏదీ తమకు లేదని పేర్కొంది. చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల్లో ఎలాంటి మార్పులు చేసే ఉద్దేశం లేదని పేర్కొంది. చండీగఢ్ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని వివరణ ఇచ్చింది. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించింది.కాగా, ప్రస్తుతం ఆర్టికల్ 240 కింద కేంద్రపాలిత ప్రాంతాలుగా అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ, పుదుచ్చేరి ఉన్నాయి. ప్రస్తుతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా గవర్నర్ ఉన్నారు.

## సర్ కి వ్యతిరేకంగా గళం విప్పిన టీవీకే పార్టీ




**ఢిల్లీ, నవంబర్ 23:** తమిళనాడులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వ్యతిరేకంగా తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ గళం విప్పింది. 'సర్' నిలిపివేయాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఆ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. పై ఇప్పటికే అధికార డీఎంకే పార్టీ సుప్రీంను ఆశ్రయించింది. టీవీకే వేసిన పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సరిచేయడానికి, దొంగ ఓట్లను తొలగించడానికి ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇటీవల బిహార్ రాష్ట్రంలో సర్ ను అమలు చేసిన సంగతి తెలిసిందే. బీహార్‌లో విజయవంతంగా అమలు చేసిన ఈ ప్రక్రియను దేశమంతా చేపట్టాలని ఎలక్షన్ కమీషన్నిర్ణయించింది. ఓటరు జాబితా కంప్యూటరీకరణ జరిగిన గత రెండు దశాబ్దాలుగా గణనీయమైన మార్పులు సంభవించాయని ఈసీ గుర్తించింది. గతంలో బీహార్‌లో సర్ కారణంగా 68.66 లక్షల ఓటర్లను జాబితా నుండి తొలగించారు.ఈ తరహా ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరపాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే సర్ ను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. సర్ తోనే బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలిచిందని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. యూపీ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సర్ ఆటలు సాగనివ్వమని అఖిలేష్ , బెంగాల్ సీఎం మమత అన్నారు. అలానే తమిళనాడులోని అధికార డీఎంకే సైతం సర్ వ్యతిరేకంగా న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేసింది. తాజాగా సినీ నటుడు విజయ్ పార్టీకు అదే దారిలో వెళ్తోంది.

## భారత నూతన ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ:** భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత ప్రమాణస్వీకారం చేయ నున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన చీఫ్ జస్టిస్‌గా బాధ్యతల్లో కొనసాగనున్నారు. ఇదిలావుంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి హర్యానా వ్యక్తిగా జస్టిస్ సూర్య కాంత్ గుర్తింపు పొందనున్నారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిస్సార్ జిల్లాలో జన్మిం చారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు.2004 జనవరి 9న పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకు ఆ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. 2018 అక్టోబర్ 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పనిచేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు.ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాఆంత్ ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బీహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం లాంటి అంశాల్లోనూ ఆయన కీలక తీర్పులను వెలువరించారు.



## అమెరికా ఆపాలనుకున్నా జి-20 డిక్లరేషన్‌కు ఆమోదం

**అమెరికా :** జోహెన్నెస్‌బర్గ్: అమెరికా ఆపేందుకు ప్రయత్నించినా జి-20 సదస్సు డిక్లరేషన్‌కు సభ్య దేశాల అధినేతలు శనివారం ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా అంతర్జాతీయ సంబంధాలు, సహకార మంత్రి లామోలా మాట్లాడుతూ 'ఇవి మాకు గొప్ప క్షణాలు.. ఈ నిర్ణయం ఆఫ్రికా ఖండాన్ని విప్లవాత్మకంగా మారుస్తుందని నమ్ముతున్నాం' అని పేర్కొన్నారు.అయితే సాధారణంగా డిక్లరేషన్‌ను సమావేశాల చివరి రోజు తీసుకుంటారు. ఈసారి సమావేశాలను ప్రారంభించిన రోజే తీసుకోవడంపై ఆయన స్పందిస్తూ 'మేం ఆశ్చర్యపోయాం.. దేశాధినేతలందరూ కలిసికట్టుగా ఆమోదించారు.. ఇది ఒక్క ఆఫ్రికాకే కాదు.. ప్రపంచమంతా విప్లవాత్మక మార్పును విస్తరిస్తుంది అని భావిస్తున్నాం' అని తెలిపారు.



సోమవారం,
నవంబర్ 24, 2025

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

**- ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ఆత్మగౌరవ సభలో సామాజిక ప్రజాసంఘాల నాయకులు**

**- మొగిలిగిద్ద నుండి ఎల్లంపల్లి వరకు పాదయాత్ర**









**షాద్ నగర్ నవంబర్23:** దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కులోన్మాద క్రూర హంతకులను కటినంగా శిక్షించాలని కేవీపీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాదిగ ఐక్యవేదిక కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహ డి ఎస్ పి రాష్ట్ర నాయకులు బిక్షపతి లు డిమాండ్ చేశారు. సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం షాద్నగర్ మొగిలిగిద్ద నుండి ఎల్లంపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం మృతుడి కుటుంబం ఎర్ర రాజశేఖర్ ఇంటి వద్ద ఆత్మగౌరవ సభ నిర్వహించారు ప్రముఖ అడ్వకేట్ సంగమేశ్వర్ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కుల దురహంకార హత్యలను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, ఎర్ర రాజశేఖర్ హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు కుల దురహంకార హత్యలలో పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని పౌర సమాజం కులాంతర వివాహాలను నేరంగా భావించకూడదని చెప్పారు .రాజశేఖర్ కఠినంగా శిక్షించడానికి మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టం చేయాలని డిమాండ్ చేశారు నిందితుడు కాగు ల వెంకటేష్ ఆస్తులను జప్తు చేసి బాధిత రాజశేఖర్ కుటుంబానికి ఇవ్వాలన్నారు కేవీపీఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టిందని చెప్పారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ నిలువ నీడలేని రాజశేఖర్ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు రాజశేఖర్ భార్య వాణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు మాదిగ ఐక్యవేదిక కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూరాజశేఖర్ కుల దురహంకారహత్యపై న్యాయపోరాటం కొనసాగిస్తామని పోలీసుల పాత్రపై విచారణ జరిపించాలని రాజశేఖర్ కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరగకపోతే షాద్నగర్ బందుకు వెనకడుగు వేయబోమని చెప్పారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరగాలని వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని చెప్పారు నవంబర్ 24న పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు లిధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బిక్షపతి మాట్లాడుతూ కుల దురహంకార హత్యలలో అగ్రకుల దురహంకారం పోలీసుల పాత్ర ఎక్కువ ఉంటుందని కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారువివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వేల ఏండ్ల కులోన్మాద క్రూరత్వం నరనరాన ఇంకి విద్వేషం విషం చిమ్ముతుందన్నారు చాలా మంది మతోన్మద శక్తులు మా మతం ప్రమాదంలో ఉందని ప్రచారం చేస్తున్నారు. కానీ దేశంలో అట్టడుగు వర్గాల పేదలు దళితులు అత్యంత ప్రమాదంలో ఉన్నారని చెప్పారు ముస్లింలు క్రైస్తవుల వల్ల దళితులపై దాడులు జరుగడం లేదని కేవలం హిందూమతంలో ఉన్న దళితులపై హిందూమతంలో ఉన్న అగ్రకులోన్మాదులు దాడులు దౌర్జన్యాలు హత్యలు గ్యాంగ్ రేప్ లు పాల్పడుతున్నట్లు చెప్పారు తెలంగాణలో కుల దురహంకార హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయనీ, 11ఏళ్ల కాలంలో 142 కు చేరుకున్నాయని అయినా ప్రభుత్వానికి ఉలుకుపలుకులేదన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెండు కులోన్మాధ క్రూర హత్యలు జరిగాయి. అమానవీయ పద్ధతుల్లో మానవ మృగాల ప్రవర్తించి దళిత యువకుడు గిరిజన యువతిని బలితీసుకున్నాయని చెప్పారు. దళితయువకుడు ఎర్ర రాజశేఖర్ తనతమ్ముడి ప్రేమవివాహానికి సహకరించా డనే నెపంతో కులదురహంకార హత్యకు గురయ్యాడనీ చెప్పారు కిడ్నాప్ తర్వాత నాలుగు రోజులు గడిచినప్పటికీ పోలీసులు దుండగులను పట్టుకోలేకపోయారని చెప్పారురాజశేఖర్ హత్యకు ప్రధానంగా బాధిత రాజశేఖర్ కుటుంబాన్నే పోలీసులు వేధించారనీ హత్య జరుగుతుందని తెలిసీ పోలీసులు విచారణలో జాప్యంచేశారనీ తమది ఎక్కువ కులం వాళ్లు అంటారనివాళు అనే కుల దురహంకారమే హత్యకు మూలం అన్నారు నిందితులు పోలీసులు కూడబలుక్కుని చేసిన హత్య అన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారుబాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలనీ రాజశేఖర్ భార్య వాణీ కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు ఇళ్లులేని నిరుపేద కుటుంబం కావడంతో ఓ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కనీసం 5ఎకరాల భూమి ఇవ్వాలన్నారు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి ఈ హత్యలో పోలీసుల సహకారం నిర్లక్ష్యం, మానసిక వత్తిడి వాటిని నిగ్గుతెల్చాలన్నారు పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలనీ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామేల్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ బుద్ధిష్టు బాదేపల్లి సిద్ధార్థ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్ డి.ఎస్.పి నాయకులు శివ కాంగ్రెస్ నాయకులు అనిల్ జాంగారి రవి కర్రేళ్ల సురేందర్ వెంకటయ్య బీఎస్పీ డిఎస్పి ఎమ్మార్పీఎస్ చిన్న గళ్ళ శ్రావణ్ టిఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయిబాబా జయంతి శత జయంతి ఉత్సవాలు





**నారాయణపేట జిల్లా /** మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచారని ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు. ఆదివారం,సత్య సాయిబాబా జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో అధికారికంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో శ్రీధర్, డి వై ఎస్ ఓ వెంకటేష్ , శివరాజ్, విజయ్ కుమార్ కనిగిరి, మాజీ కౌన్సిలర్ మారుతీ పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ నేత మాలే బాలప్ప మృతి



**ఉట్కూర్ మండలం /** మండలంలోని పెద్దపుర్ల గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత మాలి బాలప్ప (48) శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మహబూబ్నగర్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు. అప్పటికే కోమలోకి వెళ్లినా ఆయన శనివారం రాత్రి మృతి చెందారు. 2001 మలిదశ ఉద్యమ సమయంలో రైలు రోకో,వంట వార్పు, సకలజనుల సమ్మె, తెలంగాణ ధూంధాంలలో ఆయన కీలకంగా పనిచేశారు. ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రాజుల ఆసి రెడ్డి, ఉద్యమ నాయకులు మాల కిష్టయ్య , కృష్ణ మీనన్, పోర్ల కిష్టయ్య, బోయ కథలప్ప,లాటి అంజప్ప, దుర్గప్ప తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో 100% గిరిజనులు ఉన్న పంచాయితీలను గిరిజనులకు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాం జాదవ్ రమేష్ నాయక్

**- మా తండాలలో మా రాజ్యం నినాదాన్ని తుంగలో తొక్కుతున్న పార్టీలు జాదవ్ రమేష్ నాయక్**



**మరిపెడ** ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ స్థాయి లంబాడీల ఐక్య వేదిక సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త యాదవ్ రమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ఈ సందర్భంగా ఈ నెలలో మల్లీ దశ తెలంగాణ తొలి అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ అలియాస్ భూక్య మంగ్యా నాయక్ 16 వ వర్ధంతిని కార్యక్రమాన్ని మరిపెడ లో నిర్వహించాలని తీర్మానించడం జరిగింది అలాగే లంబాడీల ఐక్య వేదిక స్థానిక సంస్థలపై అలుపెరుగని పోరాటాన్ని చేస్తూ మా తండాలలో మా రాజ్యం పేరిట తెచ్చుకున్న తండా పంచాయతీలలో కేవలం గిరిజన లంబాడీలకే రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉంది అనే విషయం మనందరికీ తెలిసినదే, ఈరోజు వెలువడిన స్థానిక సంస్థల రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ లంబాడీలు ఉన్న తండా పంచాయతీలను లంబాడీలకే కేటాయించాలని ఎక్కి వేదిక డిమాండ్ చేస్తుంది. అలాగే ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల జనాభాను 2024 ప్రాతిపదికన తీసుకుంటే కేవలం ఎస్సీల జనాభా ఎస్టీల జనాభా 2011 ప్రకారం తీసుకుని మాకు రావాల్సిన వాటాను మాకు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని మేము భావిస్తా ఉన్నాము ఇలా చేయడం వల్ల మరల చట్టపరమైన అవరోధాలు వచ్చే అవకాశం ఉంది కావున ఎస్సీలకు ఎస్టీలకు ఎలాగైతే బీసీలకు 2024 జనాభా లెక్కల ద్వారా రిజర్వేషన్లు కేటాయిస్తున్నారు ఆ విధంగా ఎస్సీలకు ఎస్టీలకు 2024 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని లంబాడీల ఐక్యవేదిక కోరుతా ఉంది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్ అలాగే మండల సమన్వయకర్త గూగుల్లో దేవేందర్ నాయక్ అలాగే మండల ఇన్చార్జి గూగుల్ దేవేందర్ నాయక్ అలాగే జిల్లా విద్యార్థి విభాగ సమన్వయకర్త గూగులోత్ బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్:ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా /**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మార్గదర్శకత్వంలో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను తేది:24న సోమవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తోంది. ఈ టోర్నమెంట్‌లో జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల నుండి 24 యువకుల జట్లు, అదనంగా పోలీస్, మీడియా, రెవెన్యూ శాఖల ప్రత్యేక టీంలు పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక సౌష్టవం,జట్టు భావన లీడర్షిప్ లక్షణాలు పెంపొందించడంతో పాటు పోలీసు%–%ప్రజల మధ్య సాన్నిహిత్యం మరింత బలపరచడం ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సమాజ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, యువత అధికంగా క్రీడల్లో పాల్గొంటే చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండగలరని ఆయన పేర్కొన్నారు.

# హాలో మాల చలో ఢిల్లీ సభ విజయవంతం చేయాలి




**తొర్రూరు**

హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని,భారత పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలని,ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్,మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్, తొర్రూరు పట్టణ అధ్యక్షులు గార అనిల్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ, గంపల శంకర్, బూర్గుల దస్తగిరి, లోకేష్, చంద్రశేఖర్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, శ్రీకర్,చిట్టిబాబుతదితరులు పాల్గొన్నారు.

# శతకంతో చెలరేగిన ముతుస్వామి
# రసపట్టులో రెండో టెస్టు



గువాహటి టెస్టులో దక్షిణాఫ్రికాను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేయాలనుకున్న భారత జట్టు భంగపడింది. సిరీస్ సమం చేయాలనుకున్న టీమిండియాకు షాకిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది సఫారీ టీమ్. ఓపెనర్లు శుభారంభమివ్వగా.. మిడిలార్డర్ కూడా పట్టుదలగా ఆడడంతో పర్యాటక జట్టు 489 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. సెనురన్ ముతుస్వామి(109) తొలి సెంచరీతో విరుచుకుపడగా.. ఆఖర్లో మార్కో యాన్సెన్ (93) మెరుపు అర్ధ శతకంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. కుల్దీప్ యాదవ్(4-115) అతడిని బౌల్డ్ చేశాక.. భారత ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(7 నాటౌట్), కేఎల్ రాహుల్(2 నాటౌట్)లు అజేయంగా రెండో రోజును ముగించారు.సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు రెండో టెస్టులో దక్షిణాఫ్రికాకు కళ్లెం వేయాలనుకుంది. కానీ, గువాహటిలో సీన్ రివర్సైంది. తొలి రోజు ఓపికగా ఆడిన సఫారీ బ్యాటర్లు.. రెండో రోజు అంతకుమించిన పట్టుదలను ప్రదర్శించి జట్టుకు భారీ స్కోర్ అందించారు. టాపార్డర్ నుంచి లోయర్ ఆర్డర్ వరకూ సమిష్టిగా రాణించగా దక్షిణాఫ్రికా 489 పరుగులతో టీమిండియాకు సవాల్ విసిరింది.మొదటి రోజు తొలి సెషన్‌లో టీమిండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సఫారీ ఓపెనర్లు రియాన్ రికెల్టన్(35), ఎడెన్ మర్క్‌రమ్(38)లు శుభారంభమిచ్చారు. టీ విరామానికి ముందు.. మర్క్‌రమ్‌ను బౌల్డ్ చేసిన బుమ్రా82 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ కాసేపటికే చైనామన్ బౌలర్ కుల్దీప్ ఓవర్లో డేంజరస్ రికెల్టన్ వికెట్ కీపర్ పంత్‌కు దొరికాడు.ఓపెనర్లు వెంట వెంటనే ఔటైనా సఫారీ బ్యాటర్లు తడబడలేదు. కోల్‌కతా హీరో కెప్టెన్ తెంబ బవుమా(41), ట్రిస్టన్ స్టబ్స్(49)తో కలిసి ఆపద్భాందవుడి పాత్ర పోషించాడు. జడేజా, కుల్దీప్.. పేసర్లను సమర్థంగా ఆడిన వీరిద్దరూ స్కోర్ 160 దాటించారు. ప్రమాదకరంగా మారిన ఈ ద్వయాన్ని జడ ేజా(1-30) విడదీసి ఊరటనిచ్చాడు. అర్ధ శతకానికి చేరువైన స్టబ్స్ (3-48) కుల్దీప్ ఓవర్లో స్లిప్‌లో కేఎల్ రాహుల్ చక్కని క్యాచ్ అందుకోగా వెను దిరిగాడు. కీలక వికెట్లు పడినా సఫారీ టెయిలెండర్లు టోనీ జోర్జి(28), సెరులిన్ ముత్తుస్వామి (109) క్రీజులో పాతుకుపోయారు. అయితే.. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా సిరాజ్ ఓవర్లో జోర్జి వెనుదిరిగాడు. దాంతో. తొలి రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది దక్షిణాఫ్రికా.ముతుస్వామి సెంచరీ.తొలి రోజు మాదిరిగానే రెండో రోజు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. తొలి సెషన్లో వెర్రినే(45), ముతుస్వామి వికెట్ ఇవ్వలేదు. టీ తర్వాత జడేజా బౌలింగ్‌లో వెర్రినే వెనుదిరిగాడు. అనంతరం మార్కో జాన్సెన్(93) జతగా ముతుస్వామి జట్టు స్కోర్ 430 దాటించాడు. ఈ క్రమంలోనే అతడు కెరీర్లో తొలి శతకం సాధించాడు. వంద కొట్టిన అతడిని సిరాజ్ ఔట్ చేశాక.. సిక్సర్లతో విరుచుకుపడిన జాన్సెన్ సైతం సెంచరీకి చేరువయ్యాడు. కానీ.. కుల్దీప్ ఓవర్లో అతడు 93 పరుగలు వద్ద బంతిని వికెట్ల మీదకు ఆడుకున్నాడు. అతడి వికెట్‌తో 489 పరుగుల వద్ద దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ముగిసింది. అనంతరం ఇన్నింగ్స్ భారత్ వికెట్ కోల్పోకుండా 9 పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 480 పరుగులు వెనకబడి ఉంది.

# శుభ్‌మన్, అయ్యర్ డౌట్
# మళ్లీ వన్డే కెప్టెన్‌గా రోహిత్




కోల్‌కతా టెస్టులో గాయపడిన శుభ్‌మన్ గిల్ రెండో మ్యాచ్‌కూ దురమయ్యాడు. తదుపరి పరీక్షల కోసం ముంబై చేరుకున్న గిల్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ లోపు కోలుకుంటాడా? లేదా? అనేది తెలియడం లేదు. మరోవైపు వన్డే స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఒకవేళ గిల్ ఆలోపు ఫిట్‌గా లేకుంటే సారథిగా వ్యవహరించేది ఎవరు? అనే చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటనతో గిల్‌కు పగ్గాలు అప్పగించిన సెలెక్టర్లు ఈసారి ఎవరికి ఓటేస్తారు? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ నేపథ్యంలో సిడ్నీలో అజేయ శతకంతో జట్టును గెలిపించిన రోహిత్ శర్మ ను తిరిగి నాయకుడిగా నియమిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు ముందే భారత జట్టుకు కెప్టెన్సీ సమస్య తలెత్తింది. డిసెంబర్ 3 నుంచి మొదలయ్యే మూడు మ్యాచ్ సిరీస్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇటీవలే సారథ్యం స్వీకరించిన గిల్ అనుకోకుండా మెడ నొప్పితో ఆస్పత్రి పాల య్యాడు. వన్డే సిరీస్ లోపు అతడు కోలుకుని ఫిట్‌నెస్ సాధించే అవకా శాలు తక్కువే. ఈ పరిస్థితుల్లో మరొకరి ని కెప్టెన్ చేయక తప్పదు. ఈమ ధ్య సీనియర్లను పక్కన పెట్టేస్తున్న చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతం గంభీర్ ఎవరికి కెప్టెన్సీ ఇస్తారు? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మకు మళ్లీ బాధ్యతలు అప్పగిస్తారా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లలో ఒకరిని ఎంచుకుంటా రా? అనే ప్రశ్న లు ఉత్పన్నమవుతున్నాయి.గిల్ గాయపడడంతో వన్డే కెప్టెన్సీపై ఆశలు పెట్టుకున్న శ్రేయాస్ అయ్యర్‌కు కచ్చితంగా అవకాశం దక్కేది. కానీ, ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన అయ్యర్ ఇప్పుడ ిప్పుడే కోలుకుంటున్నారు. ఇప్పుడు పరిశీలనలో రోహిత్, రాహుల్, పంత్ పేర్లు మాత్రమే ఉన్నాయి.జట్టుకోసం ఏ త్యాగానికైనా సిద్ధపడే రాహుల్‌ను విస్మరించకూడదని కొందరి వాదన. ఓపెనర్ నుంచి ఏడో స్థానంలో.. ఎక్కడంటే అక్కడ ఆడుతూ జట్టు మనిషిగా పేరు తెచ్చుకున్న అతడికి కెప్టెన్సీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటివరకూ రాహుల్ 15 వన్డేల్లో నాయకత్వం వహించి.. 9 విజయాలు అందించాడు. సారథిగా బ్యాటుతోనూ రాణించి 302 రన్స్ చేశాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అదరగొట్టిన పంత్.. చివరి వన్డే ఆడి దాదాపు ఏడాది అవుతోంది. టీ20ల్లో ఐదుసార్లు కెప్టెన్‌గా ఉన్న పంత్.. వన్డే జట్టును ఇంతవరకూ నడిపించలేదు. కాబట్టి రోహిత్‌కు బాధ్యతలు ఇవ్వడం మంచిదంటున్నారు క్రికెట్ విశ్లేషకులు. 56 మ్యాచుల్లో 42 విజయాలుఇప్పటివరకూ 56 మ్యాచుల్లో భారత జట్టుకు నేతృత్వం వహించిన అతడు.. 42 విజయాలు సాధించి పెట్టాడు. పైగా.. వచ్చే వరల్డ్ కప్ ఆడాలనుకుంటున్నాడు హిట్‌మ్యాన్. అందుకే.. అతడికే సారథ్యం ఇవ్వాలని పలువురు మాజీలు అభిప్రాయపడుతున్నారు. అనభవం.. ఫామ్ ఇలా ఏరకంగా చూసినా రాహుల్ లేదంటే రోహిత్.. ఇద్దరిలో ఒకరికి బాధ్యతలు ఇవ్వడమే శ్రేయస్కరం. అయితే.. ఆదివారం సమావేశం కానున్న సెలెక్టర్లు వన్డే స్క్వాడ్ ప్రకటించే సమయంలోనే కెప్టెన్ పేరును వెల్లడించే అవకాశముంది.

# అదో బుర్ర లేని జట్టు యాషెస్ ఓటమిని జీర్ణించుకోలేక
# ఇంగ్లాండ్‌ను దారుణంగా తిట్టిన మాజీ కెప్టెన్



ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్‌ను ఇంగ్లాండ్ ఓడిపోవడంతో ఆ జట్టుపై మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన జట్టు ప్రదర్శనపై ఏమాత్రం దాపరికాలు లేకుండా విమర్శలు గుప్పించిన వాన్, ఈ ఓటమి ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని హెచ్చరించారు. పెర్త్ లో ఇంగ్లాండ్‌కు ఎదురైన ఈ అవమానకరమైన ఓటమి జట్టును తీవ్రంగా నష్టపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.కాయో స్పోర్ట్స్‌తో మాట్లాడిన మైఖేల్ వాన్.. తమ జట్టు ఆట తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఓటమి ఇంగ్లాండ్‌ను భారీగా దెబ్బతీస్తుంది. ఇది వారిని డ్యామేజ్ చేస్తుంది. అసలు ఏం జరిగిందో కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు కూడా అర్థం కావడం లేదు. కేవలం నాలుగున్నర గంటల క్రికెట్ గురించి మాట్లాడుతున్నాం. ఆ సమయంలో వారు డామినేటింగ్ పొజిషన్‌లో లేకపోయినా, కనీసం గేమ్‌పై కంట్రోల్ ఉంచుకోవచ్చు కదా. ఆస్ట్రేలియాను ఓడించడానికి వారికి నిజంగా అవకాశం ఉంది. కానీ వారు ఇన్నింగ్స్ చివర్లో కేవలం 12 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు" అని వాన్ విశ్లేషించారు."వారికి నిజంగా పోటీ పడటానికి కావలసిన టూల్స్ ఉన్నాయి, కానీ మీరు మెదడు లేకుండా పోటీ పడలేరు. వారు ఆడిన విధంగా ఒకే స్టైల్‌లో ఆడటం సరికాదు అందుకే వారు త్వరగా ఓడిపోయారు" అని వాన్ తీవ్రంగా విమర్శించారు. వాన్ విమర్శలపై స్పందించిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, తమ దూకుడు విధానం అంటే బజ్‌బాల్?ను సమర్థించుకున్నాడు. కఠిన పరిస్థితుల్లో బౌలర్లను ఎదుర్కొని, వారిని వారి లెంగ్త్ నుంచి తప్పించే ధైర్యం చేసిన ఆటగాళ్లకే ఈ మ్యాచ్‌లో విజయం దక్కిందని స్టోక్స్ అభిప్రాయపడ్డాడు.అయితే, బజ్‌బాల్ క్రికెట్‌తో ప్రత్యర్థి జట్లను పేరుగాంచిన ఇంగ్లాండ్‌ను, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ అదే తరహా దూకుడు సెంచరీతో ఓడించాడు. ట్రావిస్ హెడ్ విజృంభించినప్పుడు అతన్ని ఆపడానికి కెప్టెన్ స్టోక్స్ లేదా టీమ్ మేనేజ్‌మెంట్ వద్ద ఎలాంటి ఆల్టర్నేటివ్ ప్లాన్ లేకపోవడం ఇంగ్లాండ్‌కు పెద్ద లోటుగా మారింది. ఇంగ్లాండ్ ప్లాన్ చేసేలోపే హెడ్ మ్యాచ్‌ను ముగించేశాడు.

# పంప్డ్‌స్టోరేజీ ప్రైవేట్‌కు కంపెనీలకే
# అప్పనంగా ఐదు కొత్త ప్లాంట్లు





హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టీజీ జెన్‌కో ప్రణాళికలు సిద్ధంచేస్తున్నది. అయితే వీటిలో ఐదువేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్లను ప్రైవేట్ కంపెనీల చేతిలో పెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. వీటిని డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్(డీబీఎఫ్‌వోటీ) పద్ధతిలో జెన్‌కో నిర్మించనుంది. అంటే దాదాపు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలాగే వీటిని నిర్మించనుంది. ఇదిలా ఉండగా మరో ఐదువేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను జెన్‌కో సొంతంగా నిర్మించాలనుకుంటున్నది. ఇందుకు సంబంధించి ఈ ప్రణాళికలు ప్రభుత్వానికి చేరవేసింది. ఈ నెలలోనే నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముందుకు ఈ ప్రతిపాదనలను రానున్నాయి. అయితే ప్రస్తుతం పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న వాటికే సర్కారు పచ్చజెండా ఊపనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పంప్డ్‌స్టోరేజీ పవర్ ప్లాంట్ల నిర్మాణం, నిర్వహణపై ఇప్పటికే టీజీ జెన్‌కో ఓ కన్సల్‌టెన్సీ చేత సర్వే కూడా నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో 25కు పైగా స్థలాల్లో పంప్డ్‌స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉన్నట్లుగా తేల్చింది. వీటిలో అత్యధికం గోదావరి బేసిన్‌లోనే ఉన్నాయి. ఈ సర్వే సూచనలకు తగ్గట్టుగా 10 వేల మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంచేసింది.ఐదు ప్లాంట్లకు 21వేల కోట్లుకొత్తగా ఏర్పాటు చేసే ఈ ఐదు పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ.21 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా. వీటిలో కల్లూరు ప్లాంట్‌కు రూ. 7 వేల కోట్లు, దురదపాడు ప్లాంట్‌కు రూ.5,500 కోట్లు, లోయపల్లి ప్లాంట్, సింగభూపాలం ప్లాంట్లకు ఒక్కోదానికి రూ. 4 వేల కోట్లు, అంజనగిరి ప్లాంట్‌కు రూ. 600 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనావేశాయి. అయితే ఇంత భారీ మొత్తాన్ని ప్రభుత్వం, జెన్‌కోలు సంయుక్తంగా భరించడం కష్టంగానే కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ రంగంలో ఈ ప్లాంట్లను నిర్మించాలని జెన్‌కో అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు. స్థలం, నీటి వసతిని ప్రభుత్వం కల్పించనుండగా..ప్రైవేట్ సంస్థలు ప్లాంట్లను నెలకొల్పి నిర్వహించనున్నారు. అయితే వీటిని ప్రైవేట్ రంగంలోనే నిర్మించినా 15 ఏండ్ల తర్వాత ఈ ప్లాంట్లను తిరిగి జెన్‌కోకే అప్పగించాల్సి ఉంటుందని, అలా మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.పంప్డ్ స్టోరేజీ అంటే. ఇది జల విద్యుత్తు ఉత్పత్తిచేసే ప్లాంట్‌గానే చెప్పుకోవచ్చు. ఇవి ఎగువన, దిగువన రెండు రిజర్వాయర్లు కలిగి ఉంటుంది. మొదట దిగువన గల రిజర్వాయర్‌లో నీటిని నిల్వచేస్తారు. విద్యుత్తు ఎక్స్ఛేంజీలో యూనిట్ విద్యుత్తు చౌకగా (రూపాయికి) దొరికినప్పుడు ఆయా విద్యుత్తును కొనుగోలు చేసి, వినియోగించి పంపుల ద్వారా దిగువ రిజర్వాయర్‌లోని నీటిని ఎగువకు పంప్‌చేస్తారు. పైభాగంలోని రిజర్వాయర్‌లో నీటిని నిల్వచేస్తారు. విద్యుత్తుకు ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు (యూనిట్‌కు రూ. 8 -9) పలికినప్పుడు ఎగువ నీటిని దిగువకు విడుదల చేస్తారు. ఈ నీరు టర్బైన్ల గుండా ప్రవహించి సాధారణ జల విద్యుత్తు కేంద్రం వలే విద్యుత్తును ఉత్పత్తిచేస్తుంది. ఇలా విద్యుత్తును ఉత్పత్తిచేయడమే పంప్డ్ స్టోరేజీ. మార్కెట్లో సోలార్ విద్యుత్తు రూపాయి లోపే దొరుకుతున్నదని, ఈ విద్యుత్తును ఉపయోగించి అత్యంత చౌకగా విద్యుత్తును ఉత్పత్తిచేయవచ్చని టీజీ జెన్‌కో సీఎండీ హరీష్ అభిప్రాయపడ్డారు. ఈ ప్లాంట్ల ఏర్పాటులో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకలు ముందంజలో ఉన్నాయన్నారు. తెలంగాణలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

# ఎలాంటి వడ్డీ లేకుండా లోన్ కావాలా
# ఈ 4 మార్గాల ద్వారా తీసుకోవచ్చు




ఏదైనా లోన్ తీసుకోవాలంటే వడ్డీ రేట్లను ముందుగా గమనిస్తాం. లోన్‌ను బట్టి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. పర్సనల్ లోన్‌కు వడ్డీ రేట్లు ఎక్కు వగా ఉంటే.. హెూం లోన్, ఎడ్యుకేషన్ లోన్, ఇతర లోన్లకు తక్కువ వడ్డీ ఉంటుంది. అయితే వడ్డీ లేని రుణాలు కొన్ని ఉన్నాయి. ఈ లోన్లు తీసు కోవడం వల్ల మీకు ఎలాంటి వడ్డీ పడదు. మీరు తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లిస్తే సరిపోతుంది. వడ్డీ లేని రుణాలు ఎలా తీసుకోవాలి..? ఎక్కడ తీసు కోవాలి..? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.క్రెడిట్ కార్డులు ఇప్పట్లో ప్రతీ ఒక్కరూ ఏదోక బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అనేది వాడుతున్నారు. ఈ కార్డులపై 50 రోజుల పాటు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకోవచ్చు. మీరు విత్ డ్రా చేసినా లేదా షాపింగ్, ఇతర అవసరాల కోసం విత్ డ్రా చేసినా వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉండదు. గరిష్టంగా 50 రోజుల పాటు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఈ గ్రేస్ పీరియడ్ లోపు మీరు చెల్లిస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఆ తర్వాత చెల్లిస్తే మాత్రం భారీగా ఛార్జీలు బ్యాంకులు వసూలు చేస్తున్నాయి.నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం క్రెడిట్ కార్డులపై మీరు ఆన్‌లైన్‌లో ఏవైనా వస్తులు కొనుగోలు చేస్తే నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంటుంది. ఈ ఆప్షన్‌పై మీరు కొనుగోలు చేస్తే అదనంగా ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెల నెలా ఈఎంఐ రూపంలో మీరు ఖర్చు చేసిన అమౌంట్ చెల్లిస్తే సరిపోతుంది. కొన్ని ఫ్లాట్‌ఫామ్‌లు నో కాస్ట్ ఈఎంఐలపై స్వల్పంగా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తున్నాయి. ఎక్కువగా పండుగలు, ప్రత్యేక ఆఫర్ల సమయంలో ఈ కామర్స్ వెబ్ సైట్లు నో కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని కల్పిస్తాయి. 6 నుంచి 24 నెలలలోపు వీటి వ్యవధి ఉంటుంది. ఆలోగా నెల నెల ఈఎంఐ రూపంలో చెల్లించాలి.రైతులకు వడ్డీ లేని రుణాలు కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా బ్యాంకులు రైతులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాయి. కేవలం రైతులకు మాత్రం ఈ రుణాలను బ్యాంకులు అందిస్తాయి. రైతులు వ్యవసాయ పనులు, విత్తనాలు, ఎరువుల కోసం వీటిని పెట్టుబడిగా వాడుకోవచ్చు. అలాగే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాయి.కార్పొరేట్ కంపెనీలు కొన్ని కార్పొరేట్ కంపెనీలు తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు వడ్డీ లేకుండా లోన్లు మంజూరు చేస్తాయి. ఉద్యోగులకు అత్యవసరమైనప్పుడు వీటిని తీసుకోవచ్చు. ఉద్యోగి తీసుకున్న సొమ్మును ఈఎంఐ రూపంలో నెలనెల ఉద్యోగి జీతం నుంచి సంస్థలు కట్ చేసుకుంటాయి.

# స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా




మీరు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్నట్లయితే నిష్పత్తిని చూడటం ఒక సులభమైన మార్గం. అయితే పెట్టుబడి పెట్టడానికి ఇది మాత్రమే ప్యారామీటర్ కాదు.నిష్పత్తి ఒక కంపెనీ స్టాక్ దాని ఆదాయాలకు సంబంధించి ఖరీదైనదా లేదా చౌకగా ఉందా అని సూచిస్తుంది. ప్రస్తుతం కొన్ని చాలా మంచి పెద్ద కంపెనీలు వాటి 5 సంవత్సరాల సగటు కంటే తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. వాటిని మీ వాచ్‌లిస్ట్‌లో చేర్చుకోవడానికి ఇది ఒక అవకాశం.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మార్కెట్ విలువ రూ.11.39 లక్షల కోట్లకు పైగా ఉంది. దీని షేరు ధర దాదాపు రూ.3150.60. దాని ఐదేళ్ల సగటు31తో పోలిస్తే ప్రస్తుతం దాని 22.2 మాత్రమే. దీని అర్థం స్టాక్ మునుపటి కంటే గణనీయంగా చౌకగా మారింది. కంపెనీ 64.6 శాతం 46.4 శాతం. టాటా గ్రూప్‌లో అతిపెద్ద కంపెనీ, ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలకు సేవలను అందిస్తోంది. గత ఐదు సంవత్సరాలలో స్టాక్ కేవలం 17 శాతం మాత్రమే పెరిగింది.మార్కెట్ విలువ సుమారు రూ.5.7 లక్షల కోట్లు. దాని షేర్ ధర దాదాపు రూ.902. గత ఐదు సంవత్సరాలలో దాని సగటు 13.8 తో పోలిస్తే, ప్రస్తుత 11.3. అంటే ఇది బేరం ధరకు కూడా అందుబాటులో ఉంది. భారతదేశంలో అతిపెద్ద బీమా సంస్థ, ఇది కొత్త వ్యాపారంలో 60 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉంది. ఇది అన్ని రకాల బీమా ఉత్పత్తులను విక్రయిస్తుంది. గత ఐదు సంవత్సరాలలో దాని స్టాక్ కేవలం రూ.30 మాత్రమే పెరిగింది.డిక్సన్ టెక్నాలజీస్ (ఇండియా)డిక్సన్ మార్కెట్ విలువ సుమారు రూ.90,732 కోట్లు. దీని షేరు ధర రూ.15,697. దీని గతంలో 127కి చేరుకుంది కానీ ప్రస్తుతం రూ.53.16 వద్ద ట్రేడవుతోంది. కంపెనీకి 40 శాతం, 31.12 శాతం. డిక్సన్ మొబైల్ ఫోన్లు, టెలివిజన్లు, లైట్లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్స్‌ను తయారు చేస్తుంది. స్పీకర్, ఇయర్‌ఫోన్‌లను అభివృద్ధి చేయడానికి ఇది ఇటీవల బోట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇది ఇప్పటికే ఐదు సంవత్సరాలలో 600 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించింది.ఇండియా లిమిటెడ్ ఇండియా మార్కెట్ విలువ సుమారు రూ.1.07 లక్షల కోట్లు. దీని షేరు ధర రూ.5,092. దీని 5 సంవత్సరాల సగటు %ూజు% 101, కానీ ప్రస్తుతం ఇది కేవలం 61 వద్ద ట్రేడవుతోంది. గత ఐదు సంవత్సరాలలో, ఈ స్టాక్ 351 శాతం రాబడిని ఇచ్చింది. విద్యుత్, ఆటోమేషన్ పరికరాలను తయారు చేస్తుంది. ఇది స్విస్ దిగ్గజం భారతీయ యూనిట్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినూత్న సాంకేతికతలను ఉపయోగిస్తుంది

# ఒకేఒక్క సినిమా హిట్ 7 ఫ్లాప్స్



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు.సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారుసినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు.దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు.అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు.ఇంతకూ ఆమె ఎవరో కాదు టాలీవుడ్ బాపు బొమ్మ ప్రణీత సుభాష్. తన క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ కు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది.

# కుర్ర హీరోయిన్స్‌కు గట్టి పోటీ ఇస్తున్న ప్రియమణ

8 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. 18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. 2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.




# వెనక్కు తగ్గిన శర్వానంద్ 'బైకర్' బాలయ్య అఖండ కారణమా

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ హీరోగా నటించిన తాజా చిత్రం 'బైకర్ ' విడుదల వాయిదా పడింది. అభిలాస్ కంకర దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువీ క్రియేషన్స్ నిర్మాణంలో చిత్రం రూపొందుతుంది. మూవీకి జిబ్రాన్ సంగీతం అందించారు. సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ ఈ సినిమాలో కీలకమైన స్పెషల్ రోల్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో శర్వానంద్ అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మైత్రి మూవీ మేకర్స్ డిసెంబర్ 6న సినిమా విడుదల చేయాలని ముందుగా ప్లాన్ చేసినప్పటికీ, లేటెస్ట్ సమాచారం ప్రకారం సినిమా రిలీజ్‌ను వాయిదా వేసే అవకాశాలు ఖాయం అయినట్టుగా తెలుస్తోంది. కారణం సినిమాలో భారీగా ఉన్న వీఎఫెక్స్ షాట్స్. ప్రస్తుతం ఇవి పూర్తిగా సిద్ధమవకపోవడంతో మూవీని వాయిదా వేశారు. క్వాలిటీ విషయంలో ఎలాంటి కాంప్రమైస్ కాకుండా, మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ అందించాలనే ఉద్దేశంతో మేకర్స్ విడుదల తేదీని మార్చాలని నిర్ణయించుకున్నారు. త్వరలోనే రిలీజ్ పోస్ట్పోన్‌పై అధికారిక అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం సినిమా ఒక వారం వరకు వాయిదా పడే అవకాశం ఉన్నప్పటికీ, కొత్త విడుదల తేదీపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు.ఈ నిర్ణయంతో శర్వానంద్ ఫ్యాన్స్ కొంత నిరాశ చెందుతున్నప్పటికీ, మెరుగైన క్వాలిటీ కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని చాలా మంది మెచ్చుకుంటున్నారు. మరోవైపు డిసెంబర్ 5న రిలీజ్ అవుతున్న బాలకృష్ణ అఖండ 2తో కూడా పోటీ పడడం ఎందుకా అని కూడా కాస్త వెనక్కు తగ్గినట్టు తెలుస్తుంది. కొన్నాళ్లుగా శర్వానంద్‌కి సరైన సక్సెస్ లేదు. ఎంత హార్డ్ వర్క్ చేసిన కూడా సక్సెస్ రాకపోవడంతోఈ సారి బైకర్‌తో మంచి హిట్ కొట్టాలనే కసిమీద ఉన్నాడు శర్వా.




# బ్లాక్ బస్టర్ పక్కా.. పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్‌పై నిర్మాత రవిశంకర్ క్లారిటీ




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది.కాగా పవన్ కల్యాణ్ పొలిటికల్ కమిట్ మెంట్స్ కారణంగా గతంలో పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఫినిషింగ్ స్టేజ్‌లో ఉన్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయని తెలిసి ందే. అయితే సినిమా ఎప్పుడు విడుదలవుతుంది.. ఇంతకీ మిగిలిన అప్‌డే ట్స్ ఎప్పుడు వస్తాయంటూ తెగ డైలమాలో పడిపోయారు అభిమానులు. తాజాగా వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ రవిశంకర్ చేసిన కామెంట్స్ అభిమానులను ఎగిరిగంతేసేలా చేస్తున్నా యి. ఆంధ్ర కింగ్ తాలూకా ఈవెంట్‌లో నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.. మీరు ఓజీని ఎంజాయ్ చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ డబుల్ వినోదాన్ని అందిస్తుంది. పవన్ కల్యాణ్‌కు అభిమాని అయిన డైరెక్టర్ హరీష్ శంకర్ తన ఫేవరేట్ యాక్టర్‌కు అదిరిపోయే బ్లాక్ బస్టర్ అందించేందుకు చాలా బాగా కష్టపడుతున్నాడన్నారు.అంతేకాదు ఉస్తాద్ భగత్ సింగ్‌ను 2026 ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. సినిమా విడుదలయ్యాక అన్ని రికార్డులు ఉస్తాద్ భగత్ సింగ్ కిందికే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు రవి శంకర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలపై కూడా హింట్ రావడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది..ఇప్పటికే లాంచ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. బ్లాక్ బస్టర్ గబ్బర్ సింగ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఉస్తాద్ భగత్ సింగ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# 'అఖండ 2 తాండవం'పై భారీ హైప్ బాలకృష్ణ కెరీర్‌లో రికార్డ్ స్థాయి డీల్



నటసింహం నందమూరి బాలకృష్ణ%−%బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే మాస్ ఆడియన్స్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది.. ఈ కాంబోలో వచ్చిన సింహా, లెజెండ్ తర్వాత వచ్చిన అఖండ ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో ప్రత్యేక ంగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న సీక్వెల్ 'అఖండ 2 తాండవం' మార్కె ట్‌లో సంచలన క్రేజ్‌ను సృష్టిస్తోంది.ఈ సినిమాపై బిజినెస్ సర్కిల్స్‌లో ఎంతటి డిమాండ్ ఉందో చెప్పడానికి ప్రీ రిలీజ్ బిజినెస్ చూస్తే సరిపోతుంది. బాలయ్య కెరీర్‌లో ఇప్పటివరకు ఏ సినిమాకు రాని స్థాయిలో భారీ రేట్లు ఈ సినిమాకు పలికాయి.ట్రేడ్ సర్కిల్స్ సమాచారం ప్రకారం, అఖండ 2 వరల్డ్‌వైడ్ థియేట్రికల్ రైట్స్ 120 కోట్లకు పైగా అమ్ముడయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచే 100 కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్టు తెలుస్తుంది. రెస్ట్ ఆఫ్ ఇండియా తో పాటు ఓవర్సీస్‌లో కూడా భారీ డిమాండ్ ఉంది. రైట్స్ మార్కెట్‌లో హాట్ కేకుల్లా అమ్ముడవుతుంది. ఇంత భారీ రేటు పలకడానికి ప్రధాన కారణం బాలయ్య%−%బోయపాటి కాంబినేషన్‌పై ఉన్న అఖండ నమ్మకం, అలాగే 'అఖండ' సినిమాతో ఏర్పడిన రికార్డు స్థాయి మాస్ క్రేజ్. బాలకృష్ణ కెరీర్‌లో ఇప్పటి వరకు హయ్యస్ట్ గ్రాస్ చేసిన సినిమా 'అఖండ'. కరోనా తర్వాత విడుదలై కూడా ?130 కోట్లు వసూలు చేసింది.ఆ తరువాత వచ్చిన సినిమాలు 100 కోట్ల మార్క్‌ను దాటినా, 150 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ కావడం లేదు. ఇక 'అఖండ 2' విషయంలో మాత్రం ట్రేడ్ అనలిస్టులు భారీ అంచనాలతో ఉన్నారు.ప్రీ రిలీజ్ బిజినెస్ 120 కోట్లను దాటడంతో, మూవీ 150 కోట్లు కాకపోయినా, 200 కోట్ల వైపు దూసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ టాక్. 'అఖండ 2 తాండవం' డిసెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. మాస్, ఫ్యామిలీ, యువ ప్రేక్షకులు అందరూ ఎదురు చూస్తున్న సినిమా కావడంతో మొదటి రోజు నుంచే 'అఖండ' స్థాయి కలెక్షన్లు వచ్చే అవకాశముందని ట్రేడ్ అంచనా. బాలయ్య%−%బోయపాటి కాంబినేషన్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద పాత హిస్టరీని రిపీట్ చేస్తుందా? లేక కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుందా? అన్నదానిపై ఇప్పుడు పరిశ్రమ అంతా దృష్టి పెట్టింది.

# కొత్త ట్రెండ్‌కు తెరలేపిన నేషనల్ క్రష్



చిన్న సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి నేషనల్ క్రష్‌గా ఎదిగింది రష్మిక. పుష్ప సినిమాతో శ్రీవల్లిగా అభిమానులను అలరించిన ఈ క్రేజీ భామ ఇటీవల గర్ల్‌ఫ్రెండ్ అంటూ ప్రేక్షకులను పలకరించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ, యూత్ ను ఆకట్టుకుంటున్న రష్మిక.. బాలీవుడ్ లో కూడా సత్తాచాటి బడా స్టార్ల సరసన చాన్స్ కొట్టేస్తున్నారు.'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే సామెత సినీ పరిశ్రమకు చక్కగా సరిపోతుంది. ఒక్క హిట్? పడితే చాలు హీరోహీరోయిన్లు భారీగా రెమ్యునరేషన్? పెంచేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్లు ఈ టెక్నిక్?ను ఫాలో అవుతూ ప్రొడ్యూసర్లకు షాక్? ఇస్తున్నారు. ఒకప్పుడు హీరోయిన్ల దృష్టంతా వరుస సినిమాలు, స్టార్? హీరోల పక్కన ఛాన్సులపైనే ఉండేది. కానీ ఈతరం హీరోయిన్లు మాత్రం రెమ్యునరేషనే లక్ష్యంగా కెరీర్?ని ప్లాన్? చేసుకుంటున్నారు.ఇదే ఇప్పుడు ఇండస్ట్రీలో ట్రెండ్?గా మారింది. సాధారణంగా హీరోలు, హీరోయిన్లు స్క్రిప్ట్ ఆమోదించిన తర్వాతే రెమ్యునరేషన్ ఫిక్స్ చేసుకుంటారు. కానీ గత కొన్నేళ్లుగా కొందరు స్టార్లు ముందు షూటింగ్ పూర్తి చేసి, రిలీజ్ తర్వాత కలెక్షన్ల ఆధారంగా పారితోషికం తీసుకుంటున్నారు. పాన్-ఇండియా స్టార్ రష్మిక మందన్నా తన లేటెస్ట్ ఫిల్మ్ 'ద గర్ల్‌ఫ్రెండ్' తో ఈ జాబితాలో చేరిపోయింది. నిర్మాత ధీరజ్ మోగ్రే ప్రమో ఈవెంట్‌లో స్వయంగా ఈ విషయాన్ని బయటపెట్టారు.నిర్మాత ఏం చెప్పారంటేనిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. 'రష్మిక మా సినిమాకు పూర్తి కమిట్‌మెంట్ ఇచ్చింది. షూటింగ్‌లో ఎలాంటి డిమాండ్లు లేకుండా స్క్రిప్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం మా ప్రాజెక్ట్‌కు బూస్ట్ అయింది. రిలీజ్ తర్వాత కలెక్షన్ల బట్టి రెమ్యునరేషన్ ఫైనల్ చేద్దాం అని ఆమెనే ప్రతిపాదించింది' అంటూ చెప్పుకొచ్చారు. ఇది రష్మిక ధైర్యానికి, సినిమాపై విశ్వాసానికి నిదర్శనం. ఎందుకంటే, ఫ్లాప్ అయితే ఆర్టిస్ట్‌కు రిస్క్ ఎక్కువ. అయినా రష్మిక లాంటి స్టార్లు ఇలా చేయడం ప్రొడ్యూసర్లకు ఎంకరేజ్‌మెంట్.రెమ్యునరేషన్? తగ్గించుకుని.నవంబర్ 7న రిలీజ్ అయిన 'ద గర్ల్‌ఫ్రెండ్'లో రష్మిక సోలో లీడ్‌గా అద్భుతంగా నటించింది. రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ యంగ్ గర్ల్ పాత్రలో ఆమె అదరగొట్టింది. రిలీజ్ నుంచే పాజిటివ్ రివ్యూలు వరుసలు. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ హైప్ క్రియేట్ చేస్తున్నారు. మొదటి వీకెండ్‌లో తెలుగు, హిందీ వెర్షన్లు కలిపి రూ. 25 కోట్లు దాటింది. ట్రేడ్ అనాలిస్టుల ప్రకారం, వీక్‌డేస్‌లోనూ కలెక్షన్లు స్టెడీగా ఉన్నాయి.ఇప్పటివరకు గ్లోబల్ గ్రాస్ రూ. 35 కోట్లకు చేరువలో ఉందని సాక్షి, టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టులు చెబుతున్నాయి. బడ్జెట్ రూ. 15 కోట్లు మాత్రమే కావడంతో, ఇది బ్లాక్‌బస్టర్ సక్సెస్‌గా నిలిచింది. సాధారణంగా ఒక్కో మూవీకి రూ. 5–7 కోట్లు తీసుకుంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ టాక్. కానీ 'ద గర్ల్‌ఫ్రెండ్'కు బేస్ పే రూ. 3 కోట్లు మాత్రమే అని, మిగతా ప్రాఫిట్ షేర్ ఆధారంగా వచ్చే అవకాశం ఉందని స్పెకులేషన్లు. మూవీ సక్సెస్‌తో ఆమె రెమ్యునరేషన్ రూ. 8–10 కోట్ల వరకు బూస్ట్ అవుతుందని అంచనా.ఈ మోడల్ ప్రొడ్యూసర్లకు బడ్జెట్ ప్రెషర్ తగ్గిస్తుంది, కానీ ఆర్టిస్టులకు గ్యాంబుల్. రష్మిక లాంటి టాలెంటెడ్ యాక్ట్రెస్ ఇలా చేయడం యంగ్ హీరోయిన్లకు ఇన్స్పిరేషన్. 'ద గర్ల్‌ఫ్రెండ్' రన్ కంటిన్యూ అయితే, ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో విస్తృతమవుతుందా? రష్మిక దీన్ని సెట్ చేస్తుందా? రష్మిక మరో ట్రెండ్ సెట్టర్?గా మారనుందా? తెలియాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడాల్సిందే!


**Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**